# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
సోమవారం
23-09-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 272
పేజీలు : 8

Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa | Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam




7

## తప్పిన రైలు ప్రమాదం..

ఈ సారి ఏకంగా సిలిండర్‌తో కుట్ర


సైనికుల రైలు వెళ్లే పట్టాలపై డిటోనేటర్లు!

యూపీలో రైలు పట్టాలపై గ్యాస్ సిలిండర్

దర్యాప్తు జరుపుతున్న రైల్వే, ఎన్ఐఏ

మధ్యప్రదేశ్‌లో ఘటన..
యూపీలో పట్టాలపై సిలిండర్

# తిరుమలలో అపచారంపై సిట్



సీఎం చంద్రబాబు

ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో బృందం

వైసీపీ రాగానే ఇష్టానుసారం సభ్యుల నియామకం

టీటీడీలో 50 మందిని నియమిస్తే కోర్టుకెళ్లాల్సి వచ్చింది

కనిపించిన వారందరినీ ఎక్స్-అఫిషియో చేశారు

అడ్డగోలుగా దర్శనం టికెట్లు అమ్మారు

దీనికి నిరసనగా నేను, పవన్ నాడు ధర్నా చేశాం

రివర్స్ టెండరింగ్‌తో నిబంధనలు మార్చారు

వారు నాణ్యత లేని సరుకు పంపారు

అందరి మనోభావాలూ దెబ్బ తిన్నాయి

అనుభవం లేనివారికి నెయ్యి సరఫరా అప్పగించారు


అన్ని అకౌంట్లూ స్వామి సెటిల్ చేస్తారు

సీఎం చంద్రబాబు నాయుడు

## బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం



వివరాలు 2లో..



## నిలబడతాం.. బలపడతాం

మా కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు

అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం

శాంతియుతంగా సమస్యల పరిష్కారం

భద్రత, సాంకేతికత, వాతావరణ మార్పులు..

సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యాలు

క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ

ఇకపై సముద్రంలోనూ క్వాడ్.. కొత్తగా 'మైత్రి'

ఇండో-పసిఫిక్ లాజిస్టిక్స్‌కు పైలట్ ప్రాజెక్టు

'విల్మింగ్టన్ డిక్లరేషన్'లో పాకిస్థాన్‌పై నిప్పులు

మోదీపై జో బైడెన్ పొగడ్తల వర్షం

వివరాలు 7లో..

## భారత్‌ను ఆపడం ఎవరితరం కాదు..



డిజిటల్ విప్లవంలో భారత్ దూసుకెళుతోంది

నా ముందు మహోన్నత లక్ష్యాలున్నాయి

ప్రవాస భారతీయులతో ప్రధాని మోదీ

'పుష్ప'కు ప్రధాని కొత్త నిర్వచనం

7

## కల్తీ నెయ్యి దోషాన్ని తొలగించాం



నేడు ఆలయంలో శాంతి హోమం

భక్తులెవరూ ఆందోళన చెందొద్దు..

స్వచ్ఛమైన నెయ్యి వాడుతున్నాం: ఈవో

2

## చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా?

జగన్‌కు పవన్ సూటి ప్రశ్న

లడ్డూ నెయ్యి కల్తీని ఆయన ఎలా సమర్థిస్తారు?

జంతువుల కొవ్వు కలపడం దుర్మార్గం..

అయోధ్యకూ అవే లడ్లు పంపారు

చర్చి, మసీదులో చేసుంటే దేశం అల్లకల్లోలం

హిందువులకు జరిగితే మాట్లాడకూడదా?

ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం

గత ఐదేళ్లలో 219 ఆలయాలు అపవిత్రం

వైసీపీ తప్పులకు ఫుల్‌స్టాప్ పెట్టాలి

నెయ్యి కల్తీకి గత టీటీడీ బోర్డుదే బాధ్యత

సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిపై విచారణ జరగాలి



**గుంటూరు, సెప్టెంబరు 22 (మనం న్యూస్) :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. లడ్డూకు వినియోగించిన నెయ్యిలో పశువుల కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె, సోయా, సన్ ఫ్లవర్ లాంటి ఇతర నూనెలు ఉన్నట్లు ఎన్‌ఏడీబీ సీఏఎల్‌ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. వైసీపీ హయాంలో ఇలాంటి నేతిని వినియోగించిన లక్ష లడ్డూలను అయోధ్య రామ జన్మభూమి - మిగతా 2లో...



## హెచ్చరించినా మారలేదు!

ఏఆర్ డెయిరీ కల్తీ నెయ్యే పంపింది

టీటీడీ ల్యాబ్‌లో కల్తీని నిర్ధారించే పరికరాల్లేవు

ఇది సరఫరాదారులకు లాభించింది

నాణ్యత లేని సరుకు పంపుతున్నారు

వాసన, రుచి లేకపోవడంతో పరీక్షల కోసం

ఎన్డీడీబీకి గోప్యంగా పంపాం

జంతువుల కొవ్వు కలిపినట్లు తేలింది

ముఖ్యమంత్రికి టీటీడీ ఈవో నివేదిక!

**అమరావతి, సెప్టెంబరు 22(మనం న్యూస్):** తిరుమల లడ్డూ ప్రసాదంపై భక్తుల నుంచి ఫిర్యాదులు రావడంతో.. టీటీడీకి నెయ్యి సరఫరా చేసే కంపెనీలను ముందుగానే హెచ్చరించామని టీటీడీ ఈవో శ్యామలరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదించారు. కొన్ని కంపెనీలు సరేనన్నా.. ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ తక్కువ నాణ్యత గల నెయ్యి సరఫరా చేసిందని - మిగతా 2లో...

## టీటీడీ బోర్డులో బీజేపీవాళ్లే ఎక్కువ!

వారంతా కేంద్ర మంత్రులు సిఫారసు చేసినవారే.. ప్రధానికి లేఖలో జగన్ వ్యాఖ్యలు

నెయ్యి, సరుకుల కొనుగోళ్లపై టీటీడీ సభ్యులకు పూర్తి అవగాహన

తిరస్కరించిన నెయ్యిని లడ్డూలో వాడలేదు

బాధ్యత లేకుండా చంద్రబాబు వ్యాఖ్యలు

దీంతో లడ్డూ పవిత్రతపై సందేహాలు

2



దేశం యావత్తూ మిమ్మల్నే చూస్తోంది

భక్తుల్లో విశ్వాసం పునరుద్ధరించండి

8 పేజీల లేఖలో మాజీ సీఎం వినతి



వివరాలు 2లో..

## సీబీఐతో విచారణ జరిపించే దమ్ముందా?

ఆలయాన్ని నాశనం చేశారని అబద్ధాలు చెప్పి చంద్రబాబు ఓట్లు వేయించుకున్నారు

చంద్రబాబును నిలదీసిన టీటీడీ మాజీ చైర్మన్

## పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత దీక్షతో తప్పును ఒప్పుకున్నారు

వందరోజుల పాలనలో వైఫల్యాల నుంచి తప్పించుకోవడానికి కట్టుకథలు

జరిగిన అఘాయిత్యాలను కప్పి పుచ్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ : మాజీ మంత్రి రోజా



**అమరావతి, సెప్టెంబరు 22(మనం న్యూస్):** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశంపై ఏపీలో అధికార, విపక్ష పార్టీ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. మీ వైఫల్యమేనంటూ ఒకరు, కాదు కాదు వందరోజుల పాలనలో వైఫల్యాల నుంచి తప్పించుకోవడానికి కట్టుకథలు అల్లుతున్నారంటూ ఇంకొకరు చేస్తున్నా ప్రత్యారోపణలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. లడ్డూ వ్యవహారంలో మాజీ మంత్రి రోజా మొదటిసారి స్పందించారు. చంద్రబాబు అబద్ధపు ప్రచారాలపై ఆడిపోసుకుంటూనే పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షపై తనదైన శైలీలో విమర్శలు గుప్పించారు. ప్రాయశ్చిత ఎవరు చేస్తారని ప్రశ్నించారు. తప్పుచేసినవారు చేస్తారు. కూటమి ప్రభుత్వం - మిగతా 2లో..

## పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత దీక్షతో తప్పును ఒప్పుకున్నారు

మొదటి పేజీతరువాయి...

అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన తప్పును పవన్ కల్యాణ్ అంగీకరిస్తూ దీక్ష చేశాడని భావిస్తున్నామని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి ఉన్నపుడు తిరుమలను సందర్శించిన మోదీ, సీజేఐలు, చంద్రబాబు కుటుంబాలు ఆనాడు లడ్డూ నాణ్యతపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. టీటీడీ ప్రతిష్టను దిగజార్చే విధంగా చంద్రబాబు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. కూటమి పాలనలో విషయం బయటకు వచ్చినందున అందుకు కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. వందరోజుల పాలనలో జరిగిన అఘాయిత్యాలను కప్పి పుచ్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని రోజా మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకాండ, దాడులు, వరదలో జరిగిన నష్టం నుంచి తప్పించుకోవడానికి లడ్డూ వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చారని విమర్శించారు.

## సీబీఐతో విచారణ జరిపించే దమ్ముందా?

మొదటి పేజీతరువాయి...

దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. జగన్ వ్యక్తిత్వాన్ని, వైసీపీని సమూలంగా నాశనం చేసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు చాలా బలంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. లడ్డూ కల్తీ అంశంపై సీబీఐతో గానీ.. సిట్టింగ్ జడ్జితో గానీ విచారణకు ఆదేశించే దమ్ముందా? అని చంద్రబాబును ఆయన ప్రశ్నించారు. వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నాశనం చేశారని అబద్ధాలు చెప్పి చంద్రబాబు ఓట్లు వేయించుకున్నారని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వేసిన విజిలెన్స్ కమిటీ విచారణలో ఏమీ దొరక్కపోవడంతో శ్రీవారి లడ్డూపై తీవ్ర ఆరోపణలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఘోర అపచారం చేశారని.. దీనికి ఆ స్వామి ఎట్టి పరిస్థితుల్లోనూ వదలిపెట్టరని అన్నారు. నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు కలిపారని దుర్మార్గమైన, నీచమైన ఆరోపణలు చేశారని చంద్రబాబుపై మండిపడ్డారు. లడ్డూపై అసత్య ప్రచారం చేసిన వారు రక్తం కక్కుకుని ఛస్తారని స్పష్టం చేశారు. సొంత మామ ఎన్టీఆర్ను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చావు.. ఇప్పుడు సిగ్గు, లజ్జ లేకుండా కులదైవం అని చెప్పుకునే తిరుమల స్వామి వారిని అడ్డం పెట్టుకుని రాజకీయాలకు వాడుకున్నావని చంద్రబాబుపై భూమన మండిపడ్డారు. టీడీపీ హయాంలో నెయ్యి సరఫరా చేసినవాళ్లే.. వైసీపీ టైమ్లోనూ చేశారని భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఇది అవాస్తవమని బాబు చెప్పగలడా అని ప్రశ్నించారు. కలుషితమైంది నెయ్యి కాదని.. చంద్రబాబు అని విమర్శించారు. నెయ్యికి సంబంధించిన రిపోర్టును టీటీడీ ఈవో బయటపెట్టకుండా.. టీడీపీ ఆఫీసు నుంచి ఎలా బయటపెడతారని ప్రశ్నించారు. తమపై చేస్తున్న ఆరోపణలపై ఎలాంటి విచారణకు అయినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సీబీఐతో లేదా, సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించే దమ్ము ఉందా అని చంద్రబాబును ప్రశ్నించారు.

## పెరిగిన శ్రీవారి లడ్డూ విక్రయాలు

**తిరుమల, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ల్యాబ్ రిపోర్టులు వెలుగులోకి రావడం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతోంది. కల్తీ గురించి తెలిశాక.. తాము నాణ్యమైన నెయ్యినే కొనుగోలు చేసి లడ్డూలను తయారు చేస్తున్నామని టీటీడీ ప్రకటించింది. అయితే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని బహిర్గతమయ్యాక లడ్డూ అమ్మకాలు భారీగా పడిపోయాయని, భక్తులు లడ్డూలను కొనుగోలు చేయడం లేదంటూ కొందరు దుష్ప్రచారానికి దిగారు. ఇదంతా అబద్ధమని తేలింది. నిజానికి లడ్డూ విక్రయాలు పెరిగాయి. ఇప్పుడు పూర్తి స్థాయిలో పరీక్షలు చేసి స్వచ్ఛమైన నెయ్యితో లడ్డూలు తయారు చేస్తుండడంతో వాటి రుచిలో మార్పు వచ్చిందని, తాజాగా కనిపిస్తున్నాయని భక్తులు చెబుతున్నారు. గత నాలుగైదు రోజులుగా నెయ్యి కల్తీ వార్తలు భారీగా వస్తున్నప్పటికీ లడ్డూల విక్రయాలు మాత్రం భారీగా పెరగడం గమనార్హం. ఈ నెల 19వ తేదీన 3,59,660 లడ్డూలు, 20వ తేదీన 3,17,954, 21వ తేదీన 3,67,607 లడ్డూలను భక్తులకు అందజేశారు.

# తిరుమలలో అపచారంపై సిట్

**అమరావతి, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** తిరుమల లడ్డూ కల్తీపై ఐజీ, అంతకంటే పైస్థాయి అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. తిరుమలలో జరిగింది అపచారమని స్పష్టం చేశారు. 'మనోభావాలు దెబ్బతిన్న హిందువులకు, ఇతర మతస్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే. అన్నింటి కంటే పెద్దదైన వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన సమయంలో అధికార దుర్వినియోగం వల్ల అడుగడుగునా సెంటిమెంట్లు దెబ్బతిన్నాయి. వ్యాపార సంస్థగా, రాజకీయ పునరావాస కేంద్రంగా, వారికి కావలసిన పనులు చేయించుకునేందుకు టీటీడీని ఉపయోగించుకున్నారు. దానిపై చాలా మంది బాధపడ్డారు. ఏదైనా మళ్లీ ప్రజల మనోభావాలను కాపాడే బాధ్యత మేం తీసుకుంటాం. భవిష్యత్తో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం' అని స్పష్టం చేశారు. ఆదివారమిక్కడి ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నాదెండ్ల మనోహర్‌తో కలిసి చంద్రబాబు విలేకరులతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఇష్టానుసారంగా టీటీడీ బోర్డు సభ్యులను నియమించారన్నారు. 50 మంది సభ్యులను నియమిస్తే కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కనపడిన వారందరినీ ఎక్స్‌అఫిషియో సభ్యులుగా నియమించారని ఆక్షేపించారు. 'శ్రీవారి దర్శనం టికెట్లను ఇష్టారీతిగా విక్రయించారు. దానిపై నేను, పవన్ కల్యాణ్ ధర్నాలు చేశాం. తిరుమలకు అనుమతించకపోవడంతో అలిపిరి వద్ద ధర్నా చేసి వెనక్కి వచ్చాం' అని గుర్తుచేశారు. అన్య మతస్థులకు ప్రాధాన్యమివ్వడం, దేవుడిపై నమ్మకం లేని వారిని దేవాలయాల్లో పెట్టడం, రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీని వినియోగించారని విమర్శించారు. 'వాళ్లు రాగానే నెయ్యి, ఇతర సరుకుల సరఫరాకు సంబంధించి రివర్స్ టెండర్ల పేరుతో నిబంధనలు మార్చారు. 18వ నిబంధనలో ఉన్న మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించారు. డెయిరీ పెట్టిన మూడేళ్ల తర్వాతకు బదులుగా ఏడాదిలోనే నెయ్యి సరఫరా చేయవచ్చని పెట్టారు. 4 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అనుభవం ఉండాలి. ఆ నిబంధనా తీసేశారు. అదే విధంగా 8 టన్నుల ఉత్పత్తి చేయాలన్న నిబంధనా తొలగించారు. రివర్స్ టెండరింగ్తో విన్యాసాలు చేశారు. పెద్ద సంస్థలు రాకుండా చేశారు. అనుభవం లేని వారికి, డెయిరీయే లేని వారికి అవకాశమిచ్చారు. దీంతో వారు నాసిరకం నెయ్యి సరఫరా చేశారు. కల్తీ నెయ్యితో అందరి మనోభావాలు దెబ్బతిన్నాయి' అని చెప్పారు.

### నిబద్ధత కలిగిన ఈవోను నియమించా..

లడ్డూ మూడ్రోజుల్లోనే చెడిపోవడం, ఘుమఘుమలాడాల్సిన లడ్డూ పాచిపోయినట్లుగా, రంగుమారినట్లుగా కనబడుతుండడంతో తినాలన్నా బాధవేసేది.నేను ముఖ్యమంత్రి కాగానే.. మిగతా పోస్టింగుల గురించి ఆలోచించలేదు. టీటీడీ ఈవోగా ఎవరిని నియమిస్తే ప్రక్షాళన జరుగుతుందో ఆలోచించి శ్యామలరావును నియమించాను. తిరుమలలో అపవిత్ర కార్యక్రమాలు జరిగాయని, ప్రక్షాళన మొదలుపెట్టాలని సూచించా. పుణ్యక్షేత్రానికి పూర్వ వైభవం తేవడానికి భగవంతుడు ఆదేశాలిచ్చాడు.. ఆ ఆదేశాలనే నీకిస్తున్నానని చెప్పాను. అప్పటి నుంచి రోజురోజుకూ పురోగతి చూస్తున్నాం. ఎవరైతే నాసిరకం సరఫరా చేస్తున్నారో ఆ కాంట్రాక్టర్లకు వార్నింగ్ ఇచ్చారు. కల్తీ పరీక్షలు చేసే వ్యవస్థలు టీటీడీలో లేవు. ఇప్పటిదాకా నమ్మకం, పవిత్రతతో పదార్థాల సరఫరా జరిగింది. భయం, భక్తి ఉండడంతో వాటిలో నాణ్యతా ప్రమాణాలు ఉండేవి. ఇప్పుడు తేడా రావడంతో ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ కోసం ఎన్డీడీబీకి పంపితే షాకింగ్ నివేదిక వచ్చింది. కల్తీ ఉన్నట్లు తేలింది. సోయాబీన్, సన్ఫ్లవర్, ఆలివ్, గ్రాప్‌సీడ్, లిమ్‌సీడ్స్, కాటన్‌సీడ్, ఫిష్ ఆయిల్.. పంది కొవ్వు ఉన్నట్లు అందులో స్పష్టంగా పేర్కొన్నారు. ఇది చూసిన తర్వాత ఈవో జూలై 22, 23ల్లో ఆ కంపెనీ వారికి మెమోలు ఇచ్చారు. ఆ నివేదిక దాచిపెడితే భక్తుల మనోభావాలు ఏ విధంగా ఉంటాయి? రెండ్రోజులు దీనిపై ఆలోచించాం. కేంద్ర మంత్రులు, పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో మాట్లాడా. జరిగిన అపచారానికి, అపవిత్రతకు బాధపడుతున్నాం. ఎలాంటి చిన్న నిర్లక్ష్యం లేకుండా ప్రక్షాళన చేసి పవిత్రతను కాపాడేందుకు మన వంతు చేయాల్సింది చేయాలని భావిస్తున్నాం. ఏఆర్ కంపెనీ నుంచి వచ్చిన నెయ్యిని వాడేశారు. అది వాడిన తర్వాత శాంపిల్ను పంపించి నియంత్రించారు. ఆగమ సలహామండలితో చర్చించారు. ఆలయ సంప్రోక్షణపై చర్చించి, ఇప్పుడు వెలుగు చూసిన అంశాల వల్ల ఇతర దోషాలు తొలగిపోయేందుకు సోమవారం ఉదయం శాంతి హోమం నిర్వహిస్తారు. శ్రీవారి ఆలయంలో బంగారుబావి వద్ద శుద్ధి చేయాలని నిర్ణయించారు. జరిగిన అపచారానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ప్రాయశ్చిత దీక్ష చేస్తున్నారు.

### ఆ అధికారం ఎవరిచ్చారు?

భక్తుల మనోభావాలు దెబ్బతిని కుంగిపోయే పరిస్థితి తెచ్చారు. ఆ అధికారం ఎవరిచ్చారు? జగన్.. నీది మనిషి పుట్టుకేనా? కరుడు కట్టిన నేరస్థుడు రాజకీయ ముసుగులో ప్రజలను మోసం చేయడానికి వచ్చి.. అబద్ధాలను సత్యాలుగా చేయాలని చూస్తున్నప్పుడు ప్రమాదమని హెచ్చరిస్తున్నాం. ఎంత ధైర్యముంటే ఎదురుదాడి చేస్తారు? బోర్డు సభ్యులుగా ఎవరిని వేశారు? ఈవోగా ఎవరిని వేశారు? ఇంట్లో ఎవరైనా చనిపోతే ఏడాది పాటు వేంకటేశ్వరస్వామి వద్దకు రారు. కొడుకు చనిపోతే 12వ రోజు గుడికి వస్తావా (అప్పటి ఈవో ధర్మారెడ్డినుద్దేశించి)? అన్య మతస్థులు అబ్దుల్ కలాం, సోనియాగాంధీ సైతం అఫిడవిట్ ఇచ్చి తిరుమలకు వస్తే.. జగన్ ఎందుకు ఇవ్వలేదు? అన్ని అకౌంట్లు స్వామి సెటిల్ చేస్తారని గతంలో కూడా పలు దఫాలు చెప్పాను. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు స్వామికి ఉన్నది ఏడుకొండలు కాదు.. రెండు కొండలేనంటే పోరాడాను. పాదయాత్ర చేసి ఏడుకొండలూ ఎక్కి మొక్కు తీర్చుకున్నా. దేవుడి పవిత్రత కాపాడేందుకు ఎన్నో చేశాం. అలాంటి పవిత్ర క్షేత్రంలో గడచిన ఐదేళ్లలో అపవిత్ర కార్యక్రమాలు చేశారు. వేంకటేశ్వరస్వామి లడ్డూకు ప్రత్యేకత ఉంది. దానికి కారణం ఎన్నో ఏళ్లుగా దానిని తయారుచేసే విధానమే. అందులోని పదార్థాలు స్వచ్ఛంగా ఉంటాయి. నాణ్యత లేకుండా వాడరు. సరఫరాదారులు కూడా పవిత్రమైన భావంతో సరఫరా చేస్తారు. లడ్డూ మాత్రమే కాదు, జిలేబీ, వడ, పొంగల్ దేనికదే ప్రత్యేకం. భోజన శాలలో వంటలు కూడా రుచికరంగా ఉంటాయి.

లడ్డూకు 2009లో పేటెంట్ హక్కు కూడా వచ్చింది. దానిని కాపీ చేసే అవకాశమే లేదు. ఎంత ప్రయత్నించినా తిరుమల లడ్డూ మాదిరి లడ్డూ చేయలేకపోయారు. అలాంటి ప్రసాదంలో నాణ్యత లేదని, అపవిత్రం చేశారని ఎన్నో సార్లు భక్తులు ఆందోళన చేసినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. టీడీపీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు తిరుమలలో అన్నదానం, ప్రాణదానం ప్రవేశ పెట్టాం. ఎన్టీఆర్ వైకుంఠం కాంప్లెక్-1 నిర్మించారు. నేను వైకుంఠం కాంప్లెక్స్-2 నిర్మిం చా. రామ్‌దేవ్‌బాను తీసుకొచ్చి వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాలతో అనుసంధానం చేసి తిరుమల అంతా ఆయుర్వేద మొక్కలు పెట్టి ప్రోత్సహించాను. శ్రీవారికి సంప్రదా యబద్ధంగా వస్త్రాలు సమర్పించే సమయంలో నాపై క్లైమోర్ మైన్స్ దాడి జరిగింది. ఆ భగవంతుడి కృపవల్ల బతికాను. అన్ని దేవాలయాల్లో అపవిత్రతపై దర్యాప్తు చేసి.. నివేది క వచ్చాక కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్లో నెయ్యి కల్తీ వంటివి జరగకుండా చేస్తాం. ఏ ప్రార్థనా మందిరాల్లో అయినా ఆ మతాల వారి నిర్వహణే ఉండాలి. అందు లో నేరస్థులు గానీ, సంఘ విద్రోహ శక్తులు గానీ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో ఇవన్నీ మేం కచ్చితంగా పాటిస్తాం. అందరం మత సామరస్యం కాపాడుకోవాలి. అవసరమైతే ప్రత్యేక చట్టాన్ని తెచ్చి అమలు చేస్తాం. అన్ని దేవాలయాల్లో మహిళలను గౌరవించే విధంగా ప్రత్యేక సిఫారసులు తీసుకుని చర్యలు తీసుకుంటాం.

# చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా?

మొదటి పేజీతరువాయి...

మందిరానికి టీటీడీ పంపి చాలా పెద్ద తప్పు చేసిందని అన్నారు. హిందువులు మహాప్రసాదంగా భావించే తిరుమల లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలపడం నీచమైన చర్య అని దుయ్యబట్టారు. ప్రతి హిందువూ, ధర్మాన్ని పాటించే ప్రతి వ్యక్తి దీన్ని ఖండించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం అపవిత్రమైన నేపథ్యంలో క్షమించమని వేంకటేశ్వర స్వామిని కోరుతూ ఆయన ఆదివారం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష మాలధారణ తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... కేబినెట్, అసెంబ్లీలో చర్చించి దోషులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. 'తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా జగన్ వారిని ఎలా సమర్థిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్ష పడాల్సిందే. చర్చి, మసీదులో ఇలా జరిగితే దేశం అల్లకల్లోలం అయిపోయేది. ప్రపంచం అంతా మాట్లాడేది. గ్లోబల్ న్యూస్ అయ్యేది. అదే హిందువులకు జరిగితే మాట్లాడకూడదా? సెక్యూలర్ వ్యవస్థకు విఘాతం కలుగుతుందా? హిందువులకు మనోభావాలు ఉండవా? ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం. గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను. తిరుమలలో జరిగిన విధంగా ఒక చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా? ఒక మసీదుకు జరిగితే ఊరుకుంటావా? మరి తిరుమలలో అపవిత్రం జరిగితే ఎందుకు మాట్లాడకూడదని అంటున్నారు? మేము మాట్లాడతాం. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఏ మతం మీద దాడి జరిగినా మాట్లాడతాం. సనాతన ధర్మంపై దాడి జరిగినా మాట్లాడుతాను. తిరుమల ఘటనలో దోషులకు కఠిన శిక్ష పడాల్సిందే. ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, అపచారాలపై విచారణ జరగాలి. దోషులను శిక్షించాలి. నిన్న మీడియా ప్రతినిధులు సీబీఐ విచారణకు ఈ కేసు తీసుకువెళ్తారా అని అడిగారు. కేబినెట్లో చర్చ జరిగే విధంగా చూసి, దీనిపై నిర్ణయం తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా మేము సహకరిస్తాం. తిరుమలలో జరిగిన ఘటన భవిష్యత్తులో జరగకుండా చూసేలా మా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది'' అని పవన్ స్పష్టం చేశారు. ''నెయ్యి కల్తీపై గత టీటీడీ బోర్డు బాధ్యత వహించాలి. నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఇతర పాలక వర్గంపై విచారణ జరగాలి. తప్పులు చేస్తే మాది ఉపేక్షించే ప్రభుత్వం కాదు. టీటీడీ బోర్డు ఉన్నది ధర్మాన్ని పరిరక్షించడానికి మాత్రమే. దర్శనం టికెట్లు మీ వారికి ఇచ్చుకోవడానికో, మీ ఇష్టానికి కాంట్రాక్టులు ఇవ్వడానికో కాదు'' అని పవన్ అన్నారు.

### ఒక్కరూ ప్రశ్నించలేదు

'తిరుమలలో ప్రతి రోజు దాదాపు 15వేల కిలోల నెయ్యి వినియోగిస్తారు. కిలో నెయ్యి తయారీకి దాదాపు రూ.వెయ్యి ఖర్చవుతుంది. అలాంటిది రూ.360కే వస్తుందని మధ్యవర్తి చెబితే క్వాలిటీ చెక్ చేయకుండా ఎలా తీసుకుంటారు.? స్వామివారి ప్రసాదంలో కల్తీ జరుగుతుంటే అధికారులు, బోర్డు సభ్యులు ఎందుకు మాట్లాడలేదు? వైసీపీ అంటే భయమా? లేక సుబ్బారెడ్డి అంటే భయమా? ఉద్యోగులు మౌనంగా ఉండి మహా అపరాధం చేశారు. ఈ అపరాధంతో నాకు సంబంధం లేకపోయినా ప్రాయశ్చిత్త దీక్ష తీసుకుంటున్నాను.

శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేశారు. ఐదుగురు కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనానికి వస్తే రూ.50వేలు వసూలు చేసి బిల్లు మా త్రం రూ.500 చొప్పునే ఇచ్చారు. తప్పు జరుగుతోందని వేలెత్తి చూపినా వైసీపీ నాయ కులు పట్టించుకోలేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రసాదాల నాణ్యత తగ్గిపోయింది. లడ్డూను కూడా కల్తీ చేశారు. గత ప్రభుత్వంలో 219 ఆలయాలను అపవిత్రం చేశారు. రథాలు తగలబెట్టారు. రామతీర్థం ఆలయంలో రాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేశారు. దోషులను పట్టుకోలేకపోయారు. వైసీపీ తప్పులకు ఫుల్ స్టాప్ పెట్టాలి. దాడులు జరుగుతున్నప్పుడు చూస్తూ కూర్చోవడం కూడా తప్పే. ధర్మాన్ని పాడు చేసే హక్కు ఎవరికి లేదు. పగ, ప్రతీకారం తీర్చుకునే ప్రభుత్వం కాదు మాది'' అని పవన్ అన్నారు.

# హెచ్చరించినా మారలేదు!

మొదటి పేజీతరువాయి...

తెలిపారు. నాసిరకం ట్యాంకర్లు పంపిందని.. అనుమానం వచ్చి గోప్యంగా పరీక్షలు చేయించామని తెలిపారు. జంతువుల కొవ్వు కలిసినట్లు రిపోర్టుల్లో తేలడంతో ఆ కంపెనీ నుంచి మొత్తం సరఫరానే నిలిపివేశామని వెల్లడించారు. ఈ మేరకు ప్రాథమిక నివేదికను ఆదివారమిక్కడ సీఎంకు అందించారు. టీటీడీ ల్యాబ్లో కల్తీ నెయ్యిని పరీక్షించే పరికరాలు లేవని తెలిపారు. 'టీటీడీకి 10 వేల కేజీల నెయ్యి సరఫరాకు ఏఆర్ కంపెనీని ఈ-టెండర్ ద్వారా 2024 ఫిబ్రవరిలో అధికారులు ఎంపిక చేశారు. ఈ కంపెనీ రివర్స్ టెండరింగ్లో కిలో నెయ్యి రూ.319.80 చొప్పున రోజుకు పది వేల కిలోలు సరఫరా చేసేందుకు అంగీకరించింది. జూన్ 12న (చంద్రబాబు సీఎంగా ప్రమాణం చేసిన రోజు) నుంచి సరఫరా ప్రారంభించింది. జూలై 6న రెండు ట్యాంకర్లు, జూలై 15న మరో రెంటిని పంపించింది. వాసన, రుచి సరిగా లేకపోవడంతో.. ఆ నాలుగు ట్యాంకర్ల నుంచి శాంపిల్స్ తీసుకుని.. భారత ఆహార భద్రత-ప్రమాణాల అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నాణ్యత ప్రకారం నెయ్యి ఉందా లేదా అన్న నిర్ధారణ కోసం అత్యంత గోప్యంగా గుజరాత్లోని ఎన్డీడీబీ ల్యాబ్‌కు పరీక్షల కోసం పంపించాం.

అదే నెల 16, 23వ తేదీల్లో నివేదికలు వచ్చాయి. సదరు కంపెనీ సరఫరా చేసిన నెయ్యిలో వెజిటబుల్, జంతువుల కొవ్వు ఆధారిత కల్తీ పదార్థాలున్నట్లు తేలింది. వెంటనే కల్తీ నెయ్యి ట్యాంకర్లను సదరు డెయిరీకి వెనక్కి పంపించేశాం. ఆ కంపెనీ నుంచి మొత్తం సరఫరాయే నిలిపివేశాం. 22, 23, 27వ తేదీల్లో వరుసగా షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశాం. వారిచ్చిన సమాధానంలో కొన్ని అభ్యంతరాలను లేవనెత్తి మరోసారి ఆగస్టు 8న నోటీసులు జారీ చేశాం. దానికి ఆ కంపెనీ ఇచ్చిన తిరుగు జవాబును పరిశీలిస్తున్నాం. నెయ్యి కల్తీ సమస్య నేపథ్యంలో వెంటనే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశాం. ప్రస్తుతం నెయ్యి కొరత లేకుండా కొన్ని తాత్కాలిక చర్యలు తీసుకున్నాం. టెండర్లు ఆహ్వానించగా నాలుగు డెయిరీ కంపెనీలు పాల్గొన్నాయి. అందులో ఆల్ఫా మిల్క్ ఫుడ్స్ (న్యూఢిల్లీ) ఎల్-1, కర్ణాటక మిల్క్ ఫెడరేషన్(నందిని)ను ఎల్-2గా ఎంపిక చేశాం. ఈ రెండు డెయిరీలు ప్రస్తుతం టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తున్నాయి' అని పేర్కొన్నారు. ఇంకా ఏం చెప్పారంటే..

### నిబంధనల్లో నాణ్యత సూచనలు ఉన్నా..

'టీటీడీకి ప్రతిరోజూ 15 వేల కిలోల నెయ్యి అవసరం. నెయ్యి నిమిత్తం ఏటా రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నెయ్యి నాణ్యత టీటీడీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని టెండర్ల నిబంధనల్లో స్పష్టంగా పొందుపరిచారు. టీటీడీ ఆవు నెయ్యి మొత్తం ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేస్తోంది. ఇలాంటి సమయంలో 14 సాధారణ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం. టీటీడీ విధించిన టెండర్ నిబంధనల ప్రకారం ఏదైనా ఎన్ఏబీఎల్ అక్రిటెడెట్ ల్యాబ్లో పరీక్షలు చేయవచ్చునని స్పష్టంగా ఉంది. కానీ టీటీడీ అధికారులు ఇప్పటి వరకూ ఎన్ఏబీఎల్ ల్యాబ్లో నెయ్యిని పరీక్షించిన దాఖలాలు లేవు. నెయ్యి కల్తీ పరీక్షలు చేసేందుకు అవసరమైన పరికరాలు కొనుగోలుకు రూ.74 లక్షలు ఖర్చవుతుంది. టీటీడీ ల్యాబ్లో కల్తీని పరీక్షించే పరికరాలు లేకపోవడంతో దీనిని అదునుగా తీసుకుని నాణ్యత తగ్గిస్తున్నారు. రివర్స్ టెండరింగ్ వల్ల నెయ్యి ధరలు మరింత తగ్గిపోయాయి. పైగా నాణ్యమైన నెయ్యి అందించే సరఫరాదారులు రివర్స్ టెండరింగ్ వల్ల వెనక్కి వెళ్లిపోయారు. ఈ విధానంపై లోతైన సమీక్ష చేయాలి' అని నివేదికలో తెలిపారు.

## కల్తీ నెయ్యి దోషాన్ని తొలగించాం

**తిరుపతి, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** తిరుమలలో కల కలం రేపిన కల్తీ నెయ్యి దోషాన్ని గత నెల ఆగస్టులో సంప్రోక్షణతో పోగొట్టామని, భక్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని టీటీడీ కార్యనిర్వహణాధికారి శ్యామలరావు వెల్లడించారు. ఆదివారం రాత్రి తిరుపతిలో పద్మావతి రెస్ట్ హౌస్లో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, ఆగమ సలహాదారులు మోహనరం గాచార్యులు, రామకృష్ణ దీక్షితులతో కలిసి మీడియాతో మాట్లాడారు. 'తిరుమల ఆలయంలో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో తె లుసో తెలియక జరిగే దోష నివారణకు ప్రతి ఏడాది శ్రావణ మా సంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం. ఇందులో భాగంగా ఆగస్టు లోనే ఆలయంలో అన్న ప్రసాదపోటు, లడ్డూ పోటులో సంప్రో క్షణ చేశాం. అందులోని కృష్ణస్వామి మూర్తులకు పవిత్రాలను స మర్పించాం. కల్తీ నెయ్యి వలన ఏమైనా దోషాలు ఉండుంటే కూడా తొలగిపోయాయి. అయినప్పటికీ భక్తుల్లో నెలకొన్న ఆందోళన దృష్ట్యా ఆగమశాస్త్ర పండితులు, పెద్దజియ్యంగార్లను సంప్రదించిన తర్వాత సీఎం చంద్రబాబు శ్రీవారి ఆలయంలో ఒకరోజు శాంతి హోమం నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. ఇందు లో భాగంగా సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు శాంతిహోమం చేస్తున్నాం. శ్రీవారి ఆలయంలోని యాగబావి వద్ద యాగశాలలో, మూడు హోమగుండాలు (వాస్తు, సభ్యం, పౌండ రీక) ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరు గుతున్నాయి. అదేవిధంగా అన్ని ఆలయాల్లో పంచగవ్య ప్రోక్షణ చేయనున్నాం' అని ఈవో వివరించారు. గత కొన్ని రోజులుగా టీ టీడీ కొనుగోలు చేసే ఆవు నెయ్యి విషయంలో ఎన్డీడీబీ నివేదికలో కల్తీ విషయం రావడం, హిందువుల మనోభావాల దెబ్బ తినడం చూశామన్నారు. ఆవు నెయ్యి తీసుకునేవిధానంలో మార్పు తీసు కొచ్చామని టీటీడీ తరపున భక్తులందరికీ తెలియజేస్తున్నామని అన్నారు. 'మంచి పేరున్న సంస్థల నుంచి మాత్రమే ఆవు నెయ్యి కొంటున్నాం. అది కూడా రూ.475కే. నందిని, ఆల్ఫా మిల్క్ ఫుడ్స్ పేరెన్నిక సంస్థలు. వీటిని పరీక్షించారు. చాలా కరెక్టుగా ఉన్నా యి. ఇప్పటికే ఎన్ఏబీఎల్‌కు శాంపిల్స్ పంపే విధానం మొదలైం ది. ఆ ప్రక్రియను కొనసాగిస్తాం. అక్కడే జంతువుల కొవ్వు ఉందో లేదో పరీక్ష జరుగుతుంది. తిరుమలలో ఇదివరకు అలాంటి పరీక్షలు జరగలేదు. ఇక్కడ సాధారణ పరీక్షలు చేసే సామర్థ్యం మాత్రమే ఉంది. 18మందితో సెన్సరీ ప్యానెల్ను ఏర్పాటు చేశాం. మైసూరులో శిక్షణ పొందిన ల్యాబ్ నిపుణులు ఇందులో ఉంటా రు. జీరో నుంచి 9 వరకు రేటింగ్లో కనీసం 7 పాయింట్ల రేటింగ్ ఉండే ఆవు నెయ్యినే ఆమోదిస్తున్నాం. ఎన్డీడీబీ ముందుకొచ్చి విరాళంగా సుమారు రూ.75 లక్షల విలువగల టెస్టింగ్ యంత్రా న్ని తిరుమలలో ఏర్పాటు చేస్తున్నాం. అది మూడు నెలల్లో వచ్చే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చారు. ఇప్పటికే వారికి బిల్డింగ్ కూడా చూపించాం. తిరుమలలో స్వచ్ఛమైన నెయ్యితోనే లడ్డూ ప్రసాదాలు తయారు చేస్తున్నాం. యాత్రికులు ఎలాంటి భయాందోళనలు చెందవద్దు' అని ఈవో శ్యామలరావు భక్తులను కోరారు.

## టీటీడీ బోర్డులో బీజేపీవాళ్లే ఎక్కువ!

**అమరావతి, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యత లేకుండా చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఏం చేస్తారోనని దేశమంతా ఆయనవైపే చూస్తోందని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) బోర్డులో మెజారిటీ సభ్యులు బీజేపీకి చెందినవారేనని, వీరిని కేంద్ర మంత్రులే సిఫారసు చేశారని గుర్తుచేశారు. నెయ్యి, ఇతర సరుకుల కొనుగోలు ప్రక్రియను బోర్డు కూడా పర్యవేక్షిస్తుందని, సభ్యులకు దానిపై పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. తిరస్కరించిన నెయ్యిని లడ్డూ ప్రసాదానికి వినియోగించలేదని చెప్పారు. చంద్రబాబు చేసిన పనివల్ల లడ్డూ పవిత్రతపై సందేహాలు నెలకొన్నాయని, భక్తుల్లో మళ్లీ విశ్వాసాన్ని పెంచేలా ప్రధాని చూడాలని కోరారు. తిరుమల లడ్డూ అపవిత్రం వ్యవహారం తన మెడకు చుట్టుకోవడంతో జగన్ ప్రధాని మోదీకి ఆదివారం 8 పేజీల లేఖ రాశారు. అందులోని సారాంశం క్లుప్తంగా..

### వాగ్దానాలు అమలు చేయలేక..

'తిరుమల లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు బాధ్యతారాహిత్యంతో మాట్లాడి శ్రీవేంకటేశ్వరస్వామి సమగ్రతను, ప్రతిష్ఠను దెబ్బతీశారు. 100 రోజుల చంద్రబాబు ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది. దీనిని పక్కదోవ పట్టించేందుకే లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉందంటూ ఉద్దేశపూర్వకంగా మాట్లాడారు. దీనివల్ల భక్తుల్లో సందేహాలు నెలకొన్నాయి. ఈ ఏడాది జూలై 12న తిరుమల దేవస్థానానికి వచ్చిన నెయ్యి శాంపిల్స్ నెగిటివ్ రావడంతో తిరస్కరించారు. తుది నివేదిక జూలై 23న వస్తే.. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా చంద్రబాబు ఎందుకు బహిర్గతం చేశారు? తిరస్కరించిన నెయ్యిని లడ్డూ ప్రసాదంకోసం వాడలేదు. అయినా వాడినట్లు ఆయన అబద్ధాలు చెబుతున్నారు. నెయ్యి విషయంలో 'ఎన్డీడీబీ కాఫ్' నివేదికలో ఎస్-వాల్యూ తగ్గినట్లు పేర్కొంది. దీనికే జంతుకొవ్వు కలిసిందంటూ భక్తులను తెలుగుదేశం నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారు. 2015 నుంచి 2016 దాకా టీడీపీ ప్రభుత్వం కూడా నందిని నెయ్యిని వాడలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ను టీటీడీ ఏర్పాటు చేసింది. లడ్డూపై చంద్రబాబు అబద్ధాలు మాట్లాడారు. ఈ అంశంపై మీ నిర్ణయంపై దేశమంతా ఎదురు చూస్తోంది. భక్తుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరింపజేయండి' అని జగన్ తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**అమరావతి, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** అక్టోబర్ 4 నుంచి ప్రారంభం కానున్న తిరుమల బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీటీడీ అధికారులు ఆహ్వానపత్రికను అందజేశారు. టీటీడీ ఈవో శ్యామలారావు, అదనపు ఈవో , తిరుమల అర్చకులు ఆదివారం ఉండ వల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వానపత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరారు. సీఎంకు అర్చకులు,వేద పండితుల ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

# విజయవంతంగా ముగిసిన సౌత్ జోన్ ఫిజీషియన్ల సదస్సు

- వైద్య రంగంలో వచ్చిన మార్పులుపై 67 మంది నిపుణులు ప్రసంగం
- ఆంధ్ర ప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ కే రాంబాబు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** మూడు రోజుల పాటు విశాఖపట్నం కేంద్రంగా సిరిపురంలోని వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరిన వేదికగా నిర్వహించిన సౌత్ జోన్ సౌత్ మిడ్ జోనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ వార్షిక సదస్సు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఫిజిషియన్ల సంఘ అధ్యక్షులు విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్) డైరెక్టర్ డాక్టర్ కే.రాంబాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు నిర్వహించిన ఈ సదస్సు విజయవంతమైందని పలు రాష్ట్రాల నుండి 1200 మంది ఫిజీషియన్స్ ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేశారని ఆయన అన్నారు. దేశంలోని 67 మంది వైద్య నిపుణులు ఈ సదస్సు లో ప్రసంగించారన్నారు. ప్రభుత్వ వైద్యులు రక్షణ అంశాల్లో ప్రసంగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వ వైద్య పరిరక్షణ కమిటీ సభ్యులు డాక్టర్ నాగేశ్వర రెడ్డి తో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ శాకిర్ హుస్సేన్, సతీష్ చంద్ర లు తమ వారి పరిశోధనలు, అనుభవాలు, సూచనలను రానున్న తరం నూతన వైద్యులతో పంచుకున్నా రని, ఈ



సమావేశాల్లో లండన్ కు చెందిన నిక్ స్మాల్ వుడ్ అనే వైద్యుడు లైవ్ స్క్రీన్ ద్వారా ప్రసంగించారని ఆయన తెలిపారు. మొత్తం మూడు వేదికలుగా జరిగిన ఈ సమావేశాల లో కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ సదస్సులో డెంగ్యూ, మలేరియా, గుండె నొప్పి ముందు ఎలా గుర్తించాలి ,ప్రమాద కర స్థితి లో రోగి వస్తె ఏ విధంగా వైద్య సేవలు ఇవ్వాలో సదస్సు లో నిపుణులు వివరించారు. ఈ సదస్సు లో జరిగిన ప్రధాన అంశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయనున్నామని తెలిపారు. ఈ సదస్సులో ప్రధానం గా వైద్య పరీక్షలకు మల్టీ పర్పస్ కిట్ లు ద్వారా జ్వరం నుంచి గుండె నొప్పి వరకు అనేక వైద్య సేవలకు ఉపయోగపడుతుందని, అనేక టెస్ట్ ల అవసరం లేకుండా ఒక్క టెస్ట్ కిట్ తోనే అనేక వైద్య ఇబ్బందులు తొలగిపోతాయని ఈ విధంగా నూతన వైద్యులు ముందుకు వెళ్ళాలని పలువురు ప్రముఖులు సూచించారు అన్నారు. నూతన టెక్నాలజీ అంది పుచ్చుకోవటం , టేలిమెడిసిన్, డిజిటల్ ల్యాబ్ రిపోర్ట్ లు టేలిమెడిసిన్, డిజిటల్ ల్యాబ్ రిపోర్ట్ లు బద్రపరచడం.. సి ఎం ఎస్ కంటిన్యూ మెడిసిన్ సిస్టమ్, వైద్య వ్యవస్థ మార్పు కు వైద్యులు అడుగులు వేయాలని ,ఇతర వైద్య నిపుణులతో వైద్య నిపుణులు సంప్రదింపులు జరపాలన్నారు. తద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చునని సూచించామని అన్నారు. అంతేకాకుండా కొవిడ్ ఇతర వైరస్ లు వచ్చినప్పుడు ప్రజలకు సేవ చెయ్యడానికి వైద్యులు సిద్ధంగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో,పౌర సంస్థలు,వర్తక యూనియన్స్ పాత్ర




**కోదాడ,సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో,పౌర సంస్థలు,వర్తక యూనియన్స్,ఇతరుల పాత్ర అనే అంశంపై సీఎసిఎల్ గమనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, 22-9-2024, ఆదివారం ఉదయం 11 గంటలకు పెన్షనర్ భవనంలో , గమనం స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అంకతి అనసూర్య అధ్యక్షతన, సెమినార్ నిర్వహించడం జరిగినది.ఈ సెమినార్ని ఉద్దేశించి,క్యాంపెనింగ్ ఎగైనెస్ట్ చైల్డ్ లేబర్,రాష్ట్ర కన్వీనర్,మహమ్మద్ సలీం పాషా మాట్లాడుతూ బాల బాలికలందరూ విద్యాలయాల్లో ఉండాలని,1989లో యుఎన్ఏ జనరల్ అసెంబ్లీ తీర్మానం చేసిందని వారన్నారు.బడి బయట పిల్లలు ఉండరాదని బాలల అక్రమ రవాణాను అరికట్టాలని,ఎక్కువగా బీహార్ లాంటి రాష్ట్రాల నుండి వచ్చినటువంటి కుటుంబాల పిల్లలు బీడీ బేకరీ రైస్ మిల్స్ కొన్ని కారణాల వల్ల,సిమెంటు,బహోటల్స్ లాంటి కార్ఖానాల్లో పనిచేస్తున్నారని, వారి కుటుంబాలు పేదరికంలో నిరక్షరాస్యత వీటి కారణంగా పిల్లలని బడికి పంపకుండా పనికి పంపుతున్నారని వారన్నారు.ఇలాంటి వారికి ప్రభుత్వం చేయూతనిచ్చి వారి కుటుంబాల్లోనే పిల్లలను బడిబాటబట్టే ప్రయత్నం చేయాలని వారు అన్నారు.అంకతి అనసూయ మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల్లో బాల కార్మికులు ఇంకా నూటికి 30% మంది ఉన్నారని అలాగే వీరు కార్మికులుగా మారటానికి వారి కుటుంబాల ఆర్థిక వెసులుబాటు నిరక్షరాస్తే కారణమని వారన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో కూడు గూడు నీడ లేక నిరుపేదలు లక్షల సంఖ్యలో ఉన్నారని ఇంకా గ్రామీణ ప్రాంతాలలో మద్యము, గంజాయి ఇతర సాంఘిక దురాచారాలకు అలవాటు పడుతున్నారని వారిలో 18 సంవత్సరాల లోపు వారే ఉన్నారని దీన్ని నిర్మూలించడంలో స్వచ్ఛంద సంస్థలకు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సహకరించాలని అప్పుడే ఈ వ్యవస్థను నిర్మూలించగలుగుతామని వారన్నారు. ఈ సెమినార్ ఉద్దేశించి ఫర్ యాక్షన్ డెవలప్మెంట్ సంస్థ హరి ప్రసాద్,శ్రీనివాస్,వెంకటేష్,జన విజ్ఞాన వేదిక చందా శ్రీనివాస్,టీచర్ బడుగుల సైదులు,టీచర్ బంగారు నాగమణి ,సోషల్ వర్కర్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి ఉస్తేల సృజన,రిటైర్డ్ టీచర్స్ స్వామి,హ్యూమన్ రైట్స్ శివ పార్వతి,సోషల్ వర్కర్ మునీర్, తిరుమలగిరి విజయ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని మాట్లాడారు.

## అవినీతి రాజకీయాలకు స్వస్తి పలకాలి

**సూర్యాపేట,సెప్టెంబర్ 22(మనం ప్రతినిధి) :** అవినీతి డబ్బుతో కలుషిత రాజకీయాలు చేస్తున్న నాయకుల్ని పారదోనటమే తెలంగాణ జన సమితి లక్ష్యం అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు ఆదివారం చివ్వెంల మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పార్టీ ప్లీనరీలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ మార్గాల్లో డబ్బులు సంపాదించి ఎన్నికల్లో ఖర్చు చేస్తూ మళ్లీ డబ్బులు సంపాదనే లక్ష్యంగా రాజకీయ పార్టీలు పనిచేసున్నాయన్నారు. ఈ సాంప్రదాయక రాజకీయ నాయకత్వాన్ని పక్కకు తప్పించి స్వచ్ఛమైన రాజకీయాల కొరకు పారదర్శతో కూడిన పరిపాలన కొరకు యువతను ప్రోత్సహించి గ్రామస్థాయి నుండి అన్ని చట్టసభలలో యువత క్రియాశీలకంగా ఉండేటట్టుగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో చివ్వెంల మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో చదువుకున్న యువకులను తటస్తులను ప్రోత్సహించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిటట్లుగా సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన తో పాటు సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు తెలంగాణ ఉద్యమ నేత కోదండరాం నాయకత్వంలో ముందుకు సాగాలని సూచించారు.మండల పార్టీ అధ్యక్షులు సుమన్ నాయక అధ్యక్షతన జరిగిన ఈ ప్లీనరీలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎర్ర వీరన్న విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల ప్రశాంత్, రాష్ట్ర నాయకులు దప్పు గోపి, లీగల్ సెల్ జిల్లా



కన్వీనర్ కుంచం చంద్రకాంత్ కో కన్వీనర్ వీరేష్ నాయక్ రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పానుగోటి సూర్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి ,నాయకులు యాకూబ్ రెడ్డి, సైదా నాయక్, నాగు బలుగూరు గోపి , ఏనుగుమదు సుధన్ రెడ్డి ,వెంకట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు. వీనరీలో తెలంగాణ జన సమితి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల పార్టీ అధ్యక్షులుగా ధరావత్ సుమన్ నాయక్, ఉపాధ్యక్షులుగా బలుగురు గోపి, కార్యదర్శిగా జగన్ యాదవ్, రైతు జన సమితి మండల అధ్యక్షులుగా మూడు మన్సూర్ నాయక్ ,యువజన సమితి మండల అధ్యక్షునిగా రెడ్యానాయక్ లను ఎన్నుకున్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి



- జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

**త్రిపురారం,సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** త్రిపురారం మండలం ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం త్రిపురారం మండలం పెదదేవులపల్లి సిపిఎం గ్రామ శాఖ 18వ మహాసభ చందన సుధాకర్ అధ్యక్షతన పెద్దదేవలపల్లిలో జరిగింది. ఈ మహా సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు జరిగిన అనేక పోరాటాల్లో వందలాది మంది నాయకులు కార్యకర్తలు ప్రజాపోరాటాల్లో ప్రాణాలర్పించారని వారు స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సమరశీల ఉద్యమాలకు కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో 3 వ సారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమలి ఎన్నికలకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని ఇది ఫెడరల్ స్ఫూర్తితో వ్యతిరేకమని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ,బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి,గనులు, భూములు, అడవులు సహజ వనరుల మొత్తాన్ని స్వదేశీ విదేశీ పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య యుతంగా పాలన చేయవలసిన ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మి తప్ప ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. పెద్దదేవులపల్లిలో ఉన్న రెడ్డిస్ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పొల్యూషన్ అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చందనబోయిన లక్ష్మయ్య, సింగం సైదులు,సిహెచ్ అంజయ్య,రామకృష్ణ, మల్లయ్య,బిక్షం, వెంకటయ్య, వెంకట్రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రచ్చ శ్రీనివాస్ నేతకు ఘన సన్మానం

**భువనగిరి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** స్థానిక యస్.వి. హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో నేత-మోత హక్కుల పోరాట సమితి మరియు అసలు తెలంగాణ వాదుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రచ్చ శ్రీనువాస్ నేత సన్మనోత్సావ సభ ఆదివారం వైభవంగా జరిగింది. రచ్చ శ్రీనువాస్ అఖిల భారత పద్మశాలి నిత్రాన్నదాన సత్రము యాదగిరి గుట్టకు రెండవ సారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందున అలాగే భారతీయ జనత పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మెంబర్ ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమము నేత-మోత ప్రవస్మాపక అధ్యక్షులు భు వనగిరి శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా కుమారి మెరుగు రుత్విక తన నృత్యప్రదర్శనతో సభికులను అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా అర్బన్ కాలనీ పద్మశాలి సంఘ అధ్యక్షులు అమృతం అంజనేయులు విచ్చేసి రచ్చ శ్రీనువాస్ తన భావి జీవితంలో రాజకీయంగా మరియు సంఘ సేవునిగా ఇంకా ఉన్నత పదవులను అధిరోహించాలనీ కోరారు. వ్యాఖ్యాతగా మెరుగు సదానందం వ్యవహరించారు. పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ తుమ్మల పాండు విచ్చేసి సన్మాన గ్రహీత అయిన శ్రీనువాస్ మంచి సంఘసేవకులని శ్లాఘించారు. సమగ్ర గ్రహీత రచ్చ శ్రీనువాస్ స్పందిస్తూ ఈ సన్మానము నా బాధ్యతను మరింత పెంచిందని, నా తల్లిదండ్రుల దీవెనల వల్లనే నేను ఈనాడు ఈస్థితిలో ఉన్నానని, వారి మార్గదర్శకత్వంలోనే సమాజ సేవ చేస్తూనని, వారి అడుగు జాడలే నాకు శిరోదార్యమన్నారు. సంఘంలోని ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను గౌరవి చినప్పుడు



సమాజము బాగు పడుతుందనీ అన్నారు. ఈ సన్మానమును నేను మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిర్రు శ్రీనువాస్, లాలు యాదవ్, బెలిదే సత్యానారాయణ, ఎలిమినేటి సతీష్ అడ్డగట్ల రంగయ్య, సహదేవ్, తొర్రి సురేష్, ప్రదీప్ పాల్గొన్నారు. కడగించి గణేష్ రాజేష్ లు వందన సమర్పణ చేశారు. ఈ సభకు భువనగిరి శ్రీనువాస్ నేత అధ్యక్షత వహించారు.

## జన బాహుళ్యంలోకి తీసుకురావడానికి నిర్వాణ రైడ్

- సాంస్కృతిక శాఖా మాత్యులు జూపల్లి కృష్ణారావు



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్మించిన అంతర్జాతీయ పర్యా టక కేంద్రం బుద్ధవనాన్ని జన బాహుళ్యంలోకి తీసుకురావడానికి తెలంగాణా పర్యాటకాభివృద్ధి సంస్థ బైక్ రైడర్స్ తో కలసి సంయుక్తంగా 250 మోటార్ సైకిళ్లతో హైదరాబాద్ నుండి బుద్ధవనానికి 'నిర్వాణ రైడ్' అనే ర్యాలీని ఆదివారం నిర్వహించడం జరిగిందని పర్యాటకశాఖ జనరల్ మేనేజర్ అంజిరెడ్డి, అన్నారు. హైదరాబాదులోని ది ప్లాజా హోటల్ వద్ద ఆదివారం ఉదయం 7 గంటలకు మోటారు సైకిళ్ల ర్యాలీని పర్యాటక, సాంస్కృతిక శాఖా మాత్యులు జూపల్లి కృష్ణారావు, జెండా ఊపి ప్రారంభించారని, వీరితోపాటు తెలంగాణా పర్యాటక శాఖ ఎం డి ప్రకాష్ రెడ్డి,ఛైర్మన్, పటేల్ రమేష్‌రెడ్డి, పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి, వాణీప్రసాద్, బుద్ధవనం బుద్ధిస్ట్ ఎక్స్ పర్ట్ కన్సల్టెంట్, డా. ఈమని శివనాగిరెడ్డి పాల్గొన్నారని అన్నారు. ఈ బైక్ రైడర్స్ తో ప్రతి నెల ఒక బైక్ ర్యాలీని నిర్వహిస్తే పర్యాటక ప్రదేశాలన్ని కూడా ప్రాచుర్యంలోకి వస్తాయని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న పర్యాటక ప్రాంతాలన్నీ ఒక ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి గత క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని అందులో బుద్ధ వనానికి ప్రత్యేక స్థానాన్ని కల్పించారని ఆయన అన్నారు. ఆ తర్వాత బైక్ రైడర్స్ లో ఉత్తేజాన్ని నింపాలనే ఉద్దేశంతో వారికి ప్రోత్సాహకంగా ప్రశంశా పత్రాన్ని అందివ్వడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధవనం అధికారి డి ఆర్ శ్యామ్ సుందర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ పెద్దవూర మండల కన్వీనర్ జిల్లా సుమన్



**పెద్దవూర,సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** పెద్దవూర మండలం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు ఆధ్వర్యం లో ఆదివారం 22-09-2024 న పెద్దవూర మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ లో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ గా జిల్లా సుమన్,కో కన్వీనర్ గా సత్యనారాయణ, సాగర్ టౌన్ ఇంచార్జ్ గా ఈశ్వర్ కమిటీ సభ్యులు గా తరి అరుణ్, తరి ఎల్లెష్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు,మరియు నూతన మండల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## 10 సంవత్సరాల కృషికి దక్కిన గౌరవం



**భువనగిరి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావాఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 112వ ఉచిత వైద్య శిబిరానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మినిస్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా మా పదవీకాలం ఐదు సంవత్సరాలు మాత్రమే కానీ డాక్టర్ రాజ్ కుమార్ మాత్రం పది సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నారని, అది కూడా తన సొంత ఖర్చుతో అని, ఇటువంటి డాక్టరు చాలా అరుదుగా ఉంటారని, వారి సేవ గుణం చాలా ఉన్నతమైనదని, ఇది ఇలాగే కొనసాగిస్తూ మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ వారికి కావలసిన వైద్యాన్ని అందించవలసిందిగా డాక్టర్ ని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తాము గత పది సంవత్సరాలుగా ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈరోజు తమ ఈ ఉచిత వైద్య శిబిరానికి ఇంతమంది మంత్రులు మరియు ప్రజా ప్రతినిధులు రావడం తమకు చాలా సంతోషంగా ఉందని, గవర్నమెంట్ కూడా ప్రజల ఆరోగ్యంపై దృష్టి తీసుకొని వారికి పెన్షన్ తో పాటు ఆరోగ్య భీమ కూడా అందించవలసిందిగా డాక్టర్ కోరారు. ఈ వైద్య శిబిరంలో 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు క్యాంపు ఆర్గనైజర్ బాల రాజు మరియు అనిల్ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ఆసుపత్రి సిబ్బంది మరియు కేర్ ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు కొండంత అండ

- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** బి ఆర్ ఎస్ పార్టీ అందిస్తున్న ఇన్సూరెన్స్ ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ని అడవిదేవులపల్లి మండలం ముధిమాణిక్యం గ్రామానికి చెందిన గువ్వల పెద్ద సైదయ్య పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారు.. వారు ఇటీవలే ప్రమాదవశాత్తూ మరణించడం తో . సభ్యత్వం లో భాగంగా వారి కుటుంబానికి గువ్వల లక్ష్మమ్మ పేరు మీద పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి 2 లక్షల రూపాయలను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మంజూరు చేయించారు. అట్టి చెక్కును మండల ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఆదివారం నాడు లబ్ధిదారురాలైన గువ్వల లక్ష్మమ్మ కు అందజేసినారు. ఈ కార్యక్రమములో డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పీటీసీ లు కుర్రా సేవ్య నాయక్, అంగోతు లలిత హాతీరాం నాయక్, నాయకులు కొత్త మర్రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, పోలు నాగార్జున, పిల్లి సింగన్న, మధు. శ్రీను, చిన్నా, కట్టెబోయిన నాగరాజు, రమావత్ వినోద్, ఆంజనేయులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మిషన్ ఎడ్యుకేషన్ తెలంగాణను విజయవంతం చేయాలి



**నల్లగొండ,సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ లెక్చరర్స్ ఫోరం,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మిషన్ ఎడ్యుకేషన్ తెలంగాణ పేరుతో తెలంగాణ రాష్ట్ర విద్యావ్యవస్థ – సమాలోచన సదస్సుల నిర్వహణ లో భాగంగా ఆదివారం నల్గొండ పట్టణంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈనెల 29వ తేదీన స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరుగు కార్యక్రమ గోడపత్రిక – కరపత్రాలను ఆవిష్కరణ చేస్తున్న టి.ఎల్.ఎఫ్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లేపల్లి వేణు, కార్యదర్శి చుక్కసైదులు తదితర కార్యవర్గ సభ్యులు. ఈ సమావేశానికి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాసన మండలి సభ్యులు నరేందర్ రెడ్డి, మునిసిపాలిటీ ఛైర్మన్ , తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ డా.కత్తి వెంకటస్వామి ,అధ్యక్షులు రామకృష్ణయ్య , ప్రపంచ ఉపాద్యాయ సమాఖ్య కార్యదర్శి ,తెలంగాణ డెవలప్మెంట్ చైర్మన్ ఎం.వి. గోనారెడ్డి , విద్యావంతులు , మేధావులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇల్లు లేని పేదవారికి ఇల్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**రంగారెడ్డి,సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలిని ఆదివారం సిపిఎం పార్టీ వనస్థలిపురం శాఖ మహాసభను జయప్రదం చేయాలని ఎన్.జి.ఓ కాలనీ బస్ స్టాప్ దగ్గర పార్టీ జెండా ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ హాజరై, సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన సీతారాం ఏచూరికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బిజెపి మతోన్మాత విధానాలకు వ్యతిరేకంగా, అన్ని రాజకీయ పార్టీలను సమీకరించిన ఉద్యమ వీరుడు ఏచూరి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత సిపిఎం పార్టీ సభ్యుల పైన ఉందని పిలుపునిచ్చారు, ఏచూరి విద్యార్థి దశ నుంచి ఉద్యమాల వైపు నిలిచారు జేఎన్యుకు మూడుసార్లు అధ్యక్షులు ఎన్నికైనారు, ఏచూరి పోరాట పటిమను గుర్తించి పుచ్చలపల్లి సుందరయ్య ప్రోత్సహించారని, ఆయన ఉన్నతమైన కుటుంబంలో పుట్టి పేదల కోసం తను నమ్మిన సిద్ధాంతాన్ని పట్టు వదలకుండా 50 సంవత్సరాలు హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. దేశంలోని అన్ని రకాల చరిత్రను సంస్కృతులపై ఆయనకు పట్టుందన్నారు అందుకే అనేక భాషలో అనార్గంగా, మాట్లాడే జరిగే వారిని గుర్తు చేశారు, 1990లో అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానాలు ప్రజలపై వాటి భారం ఎలా ఉంటుందో చాలా వివరంగా చెప్పారన్నారు. బిజెపి, మతోన్మాద ఓకర్లపై దేశంలోనే అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఏచూరి పనిచేశారు, దేశంలోనే ప్రస్తుతం తీవ్రమైన పరిణామాలు జరుగుతున్నాయని అన్నారు. జెమిని ఎన్నికలు జరగాలని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. దేశ చరిత్రను వక్రీకరించాలని చూస్తుందని విమర్శించారు. ఇదే సందర్భంగా ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి బిజెపి మతం రంగు పూస్తుందనివిమర్శించారు. భూమి భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ధరలు భూస్వాముల రజాకార్ల ఆగడాలకు అంచివేతకు వ్యతిరేకంగా ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో తిరుగుబాటు చేశారని తెలిపారు. 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత పోరాటం అన్నారు ఎర్ర జెండా నాయకత్వంలో మూడు వేల గ్రామాల్లో ప్రజారాజ్యం స్థాపించిందన్నారు. ఆర్థిక దోపిడీ సామాజిక. అణచి వేతలను ఆ రోజుల్లో కులాలకు మతాలకు అతీతంగా తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉంది ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేంతవరకు ప్రజల తరఫున ఈ శాఖ ఆధ్వర్యంలో పోరాటలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి పొట్టి పాక రామస్వామిని సభ్యులు ఏకగ్రంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి కాశయ్య,కే సుమన్, లక్ష్మయ్య,రాధమ్మ భాగ్యమ్మ, కోమలత,యాదయ్య,మహేష్,అయోధ్య,జలంధర్,గంగమ్మ,బాలస్వామి ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ నోరు కట్టేసిన అధిష్ఠానం

- వర్గీకరణకు ఆయన సానుకూలమే కానీ..

హైకమాండ్ నో : మంద కృష్ణ మాదిగ

**గుంటూరు , సెప్టెంబరు 22 (మనం న్యూస్) :** తెలంగాణలో ఎస్సీల వర్గీక రణకు సీఎం రేవంత్రెడ్డి అనుకూలంగా ఉన్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఆయన నోరు కట్టేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఏపీలోని గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాటాడారు. శనివారం రాత్రి మొదలైన సభ.. ఆదివారం తెల్లవారుజాము వరకు సాగింది. ఏపీలో వర్గీకరణ కచ్చితంగా అమలవుతుందని నమ్ముతున్నానని, తెలంగాణ, కర్ణాటక లోనే అమలుపై అనుమానాలు ఉన్నాయన్నారు. 'ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్ర బాబు వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని నాకు తెలుసు. కానీ మనలో కొందరు వైసీపీని నమ్మి నన్ను అనుమానించారు. మనల్ని గొర్రెల్ని చేసిన జగన్ కసాయిగా మారి వర్గీకరణను చంపేశారు' అని అన్నారు. జగన్ మాదిగల ద్రోహి అని విమర్శించారు. వర్గీకరణ విషయంలో కాంగ్రెస్, వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలూ సహకరించాయన్నారు.

## పాలమూరు జిల్లాలో బాలికపై అత్యాచారం

**మహబూబ్నగర్, సెప్టెంబరు 22(మనం న్యూస్):** కాలకృత్యాలు తీర్చుకునేందుకు రాత్రి వేళ బయటకు వచ్చిన బాలికపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. మహబూబ్నగర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. దేవరకద్ర మండలంలోని ఓ గ్రామానికి చెందిన పదిహేనేళ్ళ బాలిక తొమ్మిదో తరగతి చదువుతోంది. శనివారం రాత్రి 11 గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వచ్చింది. అప్పటికే అక్కడ ఆటోలో మాటు వేసి ఉన్న అదే గ్రామానికి చెందిన యువకుడు.. ఆమె నోటికి చున్నీ చుట్టీ ఆటోలోకి లాక్కెళ్లి అత్యాచారం చేశాడు. ఆ తర్వాత బాలిక ఏడుస్తూ ఇంటికెళ్లి కుటుంబసభ్యులకు జరిగిన ఘాతుకాన్ని చెప్పింది. బాలిక కుటుంబసభ్యులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## సమయమొస్తే బీసీ పార్టీ

**హైదరాబాద్ , సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** బీసీలందరూ ఏకతాటిపై నిలబడి జనాభా లెక్కింపు, రిజర్వేషన్ల పెంపు కోసం తెగించి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం లక్డీకాపూల్లోని అశోకా హోటల్లో అఖిలపక్ష బీసీ కులసంఘాల రాష్ట్ర సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచినా, ఎవరో ఒకరు సుప్రీంకోర్టుకు వెళ్లి కొట్టేసే విధంగా చేస్తారని, కాబట్టి బీసీలందరూ ఐక్యంగా ఉద్యమించి రాజ్యాంగ సవరణ చేస్తేనే శాశ్వతంగా లాభం ఉంటుందని తెలిపారు. చాలా మంది బీసీల పార్టీ పెట్టాలని కోరుతున్నారని, సమయమొస్తే తప్పకుండా పెడదామన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... తెలంగాణకు చివరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డే అవుతారని, 2028లో బీసీ సీఎం కాకపోతే మల్లన్న చచ్చినట్లేనన్నారు. రాష్ట్రంలో మిగిలివున్న 6 మంత్రి పదవులు బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీని కావడం వల్ల తనకు పార్టీలో అన్యాయం జరిగిందని వీహెచ్ వ్యాఖ్యానించారు.

## బీజేపీలోకి ఆర్.కృష్ణయ్య?

- ఆయనతో జాతీయ అగ్రనేత చర్చలు!
- బీసీ ఓటుబ్యాంకుపై కమలం గురి


**హైదరాబాద్, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత, వైసీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య.. త్వరలో కాషాయ కండువా కప్పుకోనున్నారా? కాషాయపార్టీ వర్గాలు ఈ ప్రశ్నకు ఔననే సమాధానమే ఇస్తున్నాయి! 'బీసీ సీఎం' నినాదంతో గత అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లిన బీజేపీ.. రాష్ట్రంలో బీసీ ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకునే దిశగా దృష్టి సారించింది. అందులో భాగంగా బీసీల్లో పట్టున్న నాయకులను పార్టీలో చేర్చుకోవాలని నిర్ణయించింది. ఈమేరకు.. ఆర్.కృష్ణయ్యతో పార్టీ జాతీయ అగ్రనేత ఒకరు నేరుగా చర్చలు జరిపినట్లు సమాచారం. తమ ఆఫర్కు ఆయన సానుకూలంగా స్పందించారని.. ఆయనకు పార్టీలో కీలక పదవి కట్టబెట్టనున్నామని బీజేపీ వర్గాలు తెలిపాయి. గతంలో ఆర్ఎస్ఎస్లో క్రియాశీలంగా పనిచేసిన కృష్ణయ్యకు ఆ సంస్థ ముఖ్యులతో కూడా సన్నిహిత సంబంధాలున్నాయి. దాదాపు పదేళ్ల పాటు ఆయన ఆరెస్సెస్లో, ఏబీవీపీలో పనిచేశారు. ఈ నేపథ్యంలో.. వారు కూడా కృష్ణయ్యతో చర్చించినట్లు సమాచారం. దాదాపు ఐదు దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం పోరాడుతున్న కృష్ణయ్య.. 2014లో టీడీపీ ఎమ్మెల్యేగా ఎల్బీనగర్ నుంచి గెలిచారు. అప్పట్లో ఆ పార్టీ ఆయన్ను సీఎం అభ్యర్థిగా ప్రకటించింది. అనంతరం.. 2022లో వైసీపీ ఆయనకు రాజ్యసభ టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. గడచిన రెండేళ్లుగా ఆయన వైసీపీ ఎంపీగా (రాజ్యసభ) కొనసాగుతున్నారు. కాగా, ఈ నెల 13న ఆర్.కృష్ణయ్య పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్షా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## నగరంలో డ్రగ్స్ పట్టివేత

- ఇద్దరి అరెస్ట్.. మరో ఆరుగురిపై కేసులు నమోదు

**హైదరాబాద్ , సెప్టెంబరు 22 (మనం న్యూస్):** డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1.62 లక్షల విలువ చేసే 27 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్సును స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం.. రాజస్థాన్కు చెందిన సుశీల్కుమార్ ఉపాధి కోసం నగరానికి వలసొచ్చి, చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగించాడు. అయితే, వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో తిరిగి స్వరాష్ట్రానికి వెళ్లిపోయాడు. అక్కడ బెంగళూరులో డ్రగ్స్ వ్యాపారం చేసే ప్రవీణ్సింగ్ రాయ్తో పరిచయం ఏర్పడింది. దీంతో సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న సుశీల్కుమార్ .. బెంగళూరు వెళ్లి ప్రవీణ్సింగ్ వద్ద ఎండీఎంఏ డ్రగ్ను రూ.3,000కు గ్రాము చొప్పున కొనుగోలు చేసి, నగరంలో రెట్టింపు ధరకు విక్రయించసాగాడు. నగరంలో సుశీల్కుమార్ వద్ద నుంచి గ్రాముకు రూ.5,000కు చొప్పున రమేశ్, చరణ్ కొనుగోలు చేసి, స్థానికంగా విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఆబ్కారీ అధికారులు డ్రగ్స్ విక్రయిస్తున్న సుశీల్కుమార్ , దీపక్ను అరెస్టు చేసి, విచారించగా.. హితేష్, షేక్ మహ్మద్, బాబీకి డ్రగ్స్ విక్రయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మరో ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ.1.62లక్షల విలువ చేసే 27 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.

# ప్రైవేటు సర్వే నంబర్లతో ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు



**హైదరాబాద్, సెప్టెంబరు 22 (మనం న్యూస్) :** జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, శివారు మునిసిపాలిటీ.. ఇలా ప్రాంతమేదైనా ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టేవారిది ఒకే విధానం. నిర్మాణాలకు అనుమతులు పొందడంలో, కొనుగోలు దారులను మోసం చేయడంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్ పట్టా భూముల సర్వే నంబర్లతో నిర్మాణాలకు అనుమతులు తీసుకుంటూ చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లు, ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. ఆ అనుమతి పత్రాలను చూపించి.. అక్రమ నిర్మాణాలను అమ్మకానికి పెడుతున్నారు. రూ.లక్షలు, కోట్లు దోచుకొని బయటపడుతున్నారు. జేబులు నింపుకొని నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిస్తున్న అధికారులూ దర్జాగా ఉంటున్నారు. జీవిత కాలపు కష్టార్జితం, బ్యాంకు రుణాలు, బంగారం తనఖా పెట్టి అప్పు తీసుకున్న కొనుగోలుదారులు మాత్రం రోడ్డున పడుతున్నారు. అమీన్పూర్ మునిసిపాలిటీలోని పటేల్గూడలో అదే జరిగింది. గతంలో నిజాంపేట ఎర్రకుంట చెరువులోనూ ఇతర సర్వే నంబర్లతో అనుమతులు తీసుకొని ఇలాగే భవనాలు నిర్మించారు. హైడ్రా పరిశీలనలో ఆ నిర్మాణాలు చెరువు ఎఫ్టీఎల్లో ఉన్నట్లు తేలడంతో నేలమట్టం చేశారు. అమీన్పూర్ మునిసిపాలిటీ పరిధిలోని పటేల్గూడలో సర్వే నంబర్ 164లో 27 ఇళ్లను నిర్మించారు. వాస్తవంగా అది ప్రభుత్వ భూమి. కానీ, ప్రైవేట్ పట్టా భూముల సర్వే నంబర్ల పేరిట అనుమతులు తీసుకొని.. సర్కారు స్థలంలో నిర్మాణాలు చేపట్టారు. బిల్డర్లకు మునిసిపల్, ఇతర విభాగాల అధికారులు సహకరించారన్న ఆరోపణలున్నాయి. నిబంధనల ప్రకారం.. మునిసిపాలిటీలోని ప్రణాళికా విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రెవెన్యూ విభాగం ఇచ్చిన యాక్సెస్ ఆధారంగా స్థలం ఎక్కడుందో ఆన్లైన్లో కూడా చూడాల్సి ఉంటుంది. పక్కన ప్రభుత్వ భూములున్నాయా? లేదా? అన్నదీ తెలుసుకోవాలి. కొన్ని పరిస్థితుల్లో రెవెన్యూ విభాగం నుంచి నిరభ్యంతర పత్రమూ సమర్పించేలా నిర్మాణదారులకు సూచించాలి. ఇక్కడ మాత్రం మునిసిపల్ అధికా రులు గుడ్డిగా అనుమతులిచ్చారనే ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతలు అధికార అండతో అనుమతులు పొం దినట్లు విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో అనుమతులు ఇచ్చిన తీరు, దరఖాస్తుతో పాటు నిర్మాణదారులు సమర్పించిన పత్రాలు, ఇతరత్రా వివరాలనూ హైడ్రా అధి కారులు పరిశీలించనున్నారు. దాని ఆధారంగా అధికారుల పొరపాటు ఉందని తేలితే.. వారిపై క్రిమినల్ కేసుల నమో దుకు ఫిర్యాదు చేయనున్నారు.

## అక్కడ రైతాంగ సాయుధ పోరాటయోధుల విగ్రహాలను పెట్టాలి

- సీఎంకు కూనంనేని లేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** సెప్టెంబర్ 17ను 'ప్రజాపరిపాలన' పేరుకు బదులుగా 'విలీన దినోత్సవం'గా జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూనంనేని లేఖ రాశారు. ప్రజాపరిపాలన దినోత్సవం అనే పేరుతో రాష్ట్ర వ్యాపితంగా అధికారికంగా సెప్టెంబర్ 17ను జరపడం సంతోషమన్నారు. కానీ ప్రజా పరిపా లన అనే పేరు వలన ఆనాటి తెలం గాణ రైతాంగ సాయుధ పోరాటం, కమ్యూనిస్టుల త్యాగాలు, కాంగ్రెస్, సోషలిస్టుల అగ్రనాయకుల త్యాగాలు ఇప్పుడున్న తరాలకు తెలియకుండా పోయే ప్రమాదం ఉన్నదన్నారు. 19 48 సెప్టెంబర్ 17న ఇండియాలో తెలంగాణ ప్రాంతం విలీనం చేస్తూ 'యాక్సెసెన్' అనే పదంతో అగ్రిమెంట్ జరిగిందన్నారు. యాక్సెసెన్ అంటే 'విలీ నం' అని అర్థమన్నారు. అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ట్యాంక్ బండ్ మీద ప్రతిష్టించాలని కోరారు. ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరా టమంటేనే మఖ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి వంటి ఈ యోధుల పేర్లు ముందు వరుసలో ఉంటాయి. వారితో పాటు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య తదితర నాయకుల విగ్రహాలు ట్యాం క్బండ్ పెట్టడం ద్వారా ఆనాటి పోరా ట స్ఫూర్తిని భావితరాలకు తెలియజే యవచ్చన్నారు. ఇప్పటికే మఖ్దూం వి గ్రహం ట్యాంక్ బండ్ ఉన్నందున ఆ విగ్రహం పక్కనే బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి విగ్రహాలు పెట్టాలని కోరారు. బొమ్మగాని ధర్మభిక్షం లాం టి మిగతా యోధులవి వారి వారి జిల్లాల కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు.

## ఉస్మానియా దవాఖానలో పాము కలకలం

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** ఉస్మానియా దవాఖాన పాత భవనం గ్రౌండ్ఫ్లోర్లోని డాక్టర్స్ క్యాంటీన్ వద్ద పాము కలకలం రేపింది. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు మూసీ నదిలో నుంచి కొట్టుకువచ్చిన పాము శనివారం రాత్రి డాక్టర్స్ క్యాంటీన్లో ప్రత్యక్షమై అందరినీ కలవరానికి గురి చేసింది. పాము అక్కడే తిరుగుతుండటంతో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది భయంతో పరుగులు తీశారు. డాక్టర్స్ క్యాంటీన్ పక్కనే ఉన్న గదిలో శిథిలావస్థకు చేరిన స్ట్రెచర్లు, వీల్ చైర్స్, ఇతర పరికరాలను కొంత కాలంగా నిల్వ చేశారు. క్రమంగా వ్యర్థాలు పెరుగడంతోనే తరచూ పాములు వస్తున్నాయని పలువురు వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తించిన సిబ్బంది క్యాంటీన్కు తాళం వేసి స్నేక్ సొసైటీ సభ్యుడు గణేశ్కు విషయం చెప్పారు. వెంటనే గణేశ్ అక్కడికి చేరుకొని పామును సంచిలో బంధించి తీసుకెళ్లారు. సాధారణంగా పాము కాటు వేస్తే వైద్య చికిత్స కోసం ఉస్మానియా దవాఖానకు వస్తారు.

# మనీ ల్యాండరింగ్ కేసు అంటూ బెదిరింపు

- రూ. 1.45 కోట్లు లూటీ.. సైబర్ నేరస్థుడి అరెస్టు



**గోదావరిఖని, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** ''మేము ముంబై పోలీసులం. మీ పేరు మనీ ల్యాండరింగ్ కేసులో ఉంది. మీరు ఈ కేసు నుంచి బయటపడాలంటే మేము చెప్పినంత డబ్బును చెప్పిన అకౌంట్కు పంపాలి'' అని బెదిరిస్తూ.. డబ్బులు కాజేస్తున్న నిందితుడిని గోదావరిఖని సైబర్ క్రైమ్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. నిందితుడు మంచిర్యాల జిల్లాలోని ఒక ప్రైవేట్ పాఠశాల నిర్వాహకుడికి ఫోన్ చేసి బెదిరించగా అతడు భయపడి నిందితుడి అకౌంట్కు విడతల వారీగా రూ.1.45 కోట్లు పంపాడు. తర్వాత తాను మోసపోయానని గ్రహించి 1930 నెంబరుకు ఫోన్చేసి ఫిర్యాదు చేశాడు. గోదావరిఖని సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడు మహారాష్ట్రలోని వాసిం జిల్లా దేవపేటకు చెందిన సంతోష్ శ్రీ కృష్ణగా గుర్తించి.. అక్కడకు వెళ్లి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడినిని విచారించగా తాను అసలు నేరస్థుడిని కాదని, తన అకౌంట్ను వేరే వ్యక్తి ఆపరేట్ చేస్తున్నాడని, తనకు కమిషన్ మాత్రమే ఇచ్చేవాడని తెలిపాడు. అతను తన బ్యాంక్ అకౌంట్ను సైబర్ నేరాలకు వాడుకున్నాడని వెల్లడించాడు. ఈ అకౌంట్తో పలు రాష్ట్రాల్లో 18 నేరాలకు పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. ఈ నేరంలో ఎంత మంది భాగస్వామ్యం ఉంది, దీని వెనుక ఎవరున్నారు అనే కోణంతో పాటు ఈ కేసు తాలూకా లింకులు విదేశాలలో ఉన్నట్టు తెలుసుకుని ఆ దిశగా కూడా పోలీసులు విచారణ చేపట్టారు.

# రేమండ్స్ లెనిన్ క్లబ్ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**రంగారెడ్డి, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** ఫీర్జాదిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన రేమండ్స్ లెనిన్ క్లబ్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపీసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసి డెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహకులు మధుకి శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.వి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్సులో మహిళపై అత్యాచారం

- ప్రయాణికురాలిపై బస్సు హెల్పర్ అఘాయిత్యం

**హైదరాబాద్ , సెప్టెంబరు 22 (మనం న్యూస్) :** ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో ప్రయాణికురాలిపై లైంగిక దాడికి పాల్పడిన ఆ బస్సు హెల్పర్ను కూకట్పల్లి పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. చౌటుప్పల్ పీఎస్ నుంచి 'జీరో ఎఫ్ఐఆర్' రావడంతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. కూకట్పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఈ కేసు వివరాలు తెలిపారు. ఏపీకి చెందిన ఓ మహిళ(28) హైదరాబాద్లోని ఒకరింట్లో కేర్ టేకర్గా పనిచేస్తోంది. సొంతూరు వెళ్లేందుకు ఈ నెల 18న రాత్రి 10.40 గంటలకు కూకట్పల్లి వై జంక్షన్లో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఎక్కింది. ఆమె అప్పర్ బెర్త్ బుక్ చేసు కోగా.. ఆమెపై కన్నేసిన బస్సు హెల్పర్ మాయమాటలు చెప్పి వెనకాల లోయర్ బెర్త్ ఖాళీగా ఉందని అక్కడ నిద్రపోయేలా చేశాడు. ఆ తర్వాత వాటర్ బాటిల్ ఇచ్చేందుకు వెళ్లి ఆమెతో మాటలు కలిపాడు. కొద్దిసేపటి తర్వాత ఆమె నోరు నొక్కి, కర్టన్లు మూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెబితే పోయేది నీ పరువేనంటూ ఆమెను భయపెట్టాడు. దాంతో ఆమె మౌనంగా ఉండిపోయింది. తర్వాత మరోసారి ఆమెపై లైంగిక దాడి చేశాడు. మరుసటి రోజు ఆమె ఇంటికెళ్లిన తర్వాత జరిగిన విషయాన్ని తన యజమానికి చెప్పింది. దాంతో వెంటనే ఆమెను హైదరాబాద్కు పిలిపించాడు. బస్సు బయలుదేరిన సుమారు 2 గంటల తర్వాత ఘటన జరగడంతో అది చౌటుప్పల్ పరిధి కావచ్చని భావించి.. అక్కడి పీఎస్లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన చౌటుప్పల్ పోలీసులు కేసును కూకట్పల్లి పీఎస్కు బదిలీ చేశారు.

# అటవీ సంపదకు హాని కలగకుండా రాడార్ స్టేషన్ నిర్మాణం

- అటవీ సంరక్షణ ప్రధానాధికారి ఆర్ఎం డోబ్రియాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 22 (మనం న్యూస్) :** దామగుండంలో 48 శాతం విస్తీర్ణాన్ని తూర్పు నౌకా దళ రాడార్ స్టేషన్ నిర్మాణానికి వినియోగిస్తుండగా మిగిలిన భూమిలో అటవీ సంపదకు ఎలాంటి హానీ కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి రాకేశ్ మోహన్ డోబ్రియాల్ తెలిపారు. రాడార్ స్టేషన్ నిర్మాణానికి 12 లక్షలకు పైగా వృక్షాలను తొలగిస్తున్నట్టుగా వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న ఫారెస్ట్ అడ్వైజరీ అథారిటీ 1,93,562 చెట్లను మాత్రమే తొలగించనున్నట్టు స్పష్టం చేసిందన్నారు. వీటికి బదులుగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల అడవుల్లోని 2,348 హెక్టార్లలో 17,55,070 చెట్లను అటవీ శాఖ పునరుద్ధరించనున్నదని పేర్కొన్నారు. స్టేషన్ నిర్మాణాలకు పోగా మిగిలిన స్థలాల్లో మొక్కలను పెంచే అవకాశముం దని తెలిపారు. రాడార్ స్టేషన్ నిర్మాణ ప్రతిపాదనలకు గ్రామ సభల ఆమోదం లభించిందని, షెడ్యూల్ తెగలు, అడవి బిడ్డలకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ నుంచి ఆమోదం లభించాకే పనులు ప్రారంభించనున్నట్టు వివరించారు. ఈ ప్రాజెక్టుకు భూ సేకరణ కోసం కేంద్రం 2010 నుంచి చర్యలు ప్రారంభించినట్టు తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వమే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోందన్న వాదనలో నిజం లేదన్నారు. ఈ ప్రాంతంలో 500 ఏళ్లుగా కొలువైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని తరలిస్తున్నారనే వార్తలను డోబ్రియాల్ ఖండించారు.

# పెద్దాస్పత్రులపై 'శవ' రాజకీయాలు!

- మరణాలపై రోగుల్ని భయపెడుతున్న నేతలు
- పేదల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న పార్టీలు
- నాడు కాంగ్రెస్.. నేడు అదే దారిలో బీఆర్ఎస్



**హైదరాబాద్, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** రాష్ట్రంలో సర్కారీ దవాఖానాలపై రాజకీయాలు చేస్తున్నారు. పెద్దాస్పత్రులపై ప్రజలు నమ్మకం కోల్పోయేలా చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వెళితే ప్రాణాలు పోతాయన్న భయాన్ని పేదల్లో కల్పిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ధర్మాస్పత్రుల్లో సరైన చికిత్స అందక రోగులు మరణిస్తున్నారంటూ ఆరోపణలు చేయడం, గణాంకాలు విడుదల చేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గాంధీ ఆస్పత్రిలో మరణాలపై నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. 'ఒకే నెలలో గాంధీ ఆస్పత్రిలో 48 మంది పసిగుడ్డులు, 14 మంది బాలింతలు ప్రాణాలు కోల్పోయారని, ఊహించుకుంటేనే ఒళ్లు జలదరిస్తోందని, రాష్ట్రంలో వ్యవస్థలు పనిచేస్తున్నాయా?' అంటూ ప్రశ్నించారు. అలాగే ఒక్క గాంధీలోనే ఇన్ని మరణాలుంటే.. రాష్ట్రంలో పరిస్థితి ఏంటని ఆలోచిస్తే భయంగా ఉందని ఆందోళన వెలిబుచ్చారు. కేటీఆర్ పోస్టుపై వైద్యమంత్రి దామోదర ఘాటుగా స్పందించారు. గాంధీ ఆస్పత్రిపై బురద జల్లి, అక్కడికి వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బ తీయవద్దని హితవు పలికారు.కార్పొరేట్ ఆస్పత్రులకు లబ్ధి చేకూర్చాలన్నదే ఆయన ప్రయత్నమని ఆరోపించారు. వైద్యమంత్రి కౌంటర్‌పై మళ్లీ కేటీఆర్ స్పందించారు. మరణాలపై సమీక్ష చేయాలని, సంఖ్యను ఎందుకు దాస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. దానిపై మళ్లీ మంత్రి కౌంటరివ్వడంతో బీఆర్ఎస్ తిరిగి స్పందించింది. గాంధీలో మాతాశిశు మరణాలపై సర్కారు అమానవీయంగా స్పందిస్తోందని, ఈ అంశంపై పార్టీ తరపున ఒక నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వైద్య శాఖ మాజీ మంత్రి రాజయ్య, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్తో కమిటీ వేశారు. ఆదివారం కేటీఆర్ వారితో సమావేశమయ్యారు. సోమవారం ఆ కమిటీని గాంధీతో పాటు సర్కారీ దవాఖానాలకు వెళ్లాలని సూచించారు. గతంలో కొవిడ్ సమయంలో గాంధీలో రోజూ వందల సంఖ్యలో మరణాలు సంభవించగా..నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కూడా మరణాలను దాచింది. అప్పుడు విపక్షంలో ఉన్న కాంగ్రెస్ కూడా గాంధీ మరణాలపై ప్రశ్నించింది. నాడు కాంగ్రెస్, నేడు బీఆర్ఎస్ పెద్దాస్పత్రులను తమ రాజకీయాల కోసం వాడుకుంటున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఒకే బెడ్‌పై ఇద్దరు ముగ్గుర్ని ఉంచి వైద్యం చేస్తున్న ఫొటోలు మీడియాలో వస్తే.. నాటి సీఎం కేసీఆర్ డాక్టర్లు బాగా వైద్యం చేయడం వల్లనే అంతమంది వస్తున్నారని సమర్థించుకున్నారు. నేడు మళ్లీ అటువంటి కథనాలు, ఫొటోలు వస్తే ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారీ వైద్య వ్యవస్థలన్నీ విఫలం అయ్యాయన్న అభిప్రాయాల్ని పేద రోగుల్లో కల్పిస్తోంది. గాంధీ, ఉస్మానియాలాంటి ఆస్పత్రుల్లో మరణాలు పెద్దసంఖ్యలో ఉండడానికి కారణాలు లేకపోలేదు. కేటీఆర్ పేర్కొన్న 14 ప్రసూతి మరణాలన్నీ కూడా చివరి దశలో గాంధీకివచ్చినవేనని వారి రిపోర్టులను బట్టి తెలుస్తోంది. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొంది, డబ్బులు పెట్టలేక అక్కడి నుంచి చివరి దశలో గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు వచ్చే కేసులు భారీ సంఖ్యలో ఉంటాయి. సర్కారీ ఆస్పత్రులకు వచ్చిన ఒకట్రెండు రోజుల్లోనే వారు మరణిస్తున్నారు.

## డ్రోన్ సిటీగా అమరావతి

- వచ్చేనెల 22, 23వ తేదీల్లో జాతీయ డ్రోన్ సదస్సు

**అమరావతి, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** డ్రోన్ సిటీగా అమరావతికి గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర డ్రోన్ కార్పొరేషన్ ఎండీ దినేశ్కుమార్ వెల్లడించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 22, 23వ తేదీల్లో అమరావతిలో తొలిసారి జాతీయస్థాయి డ్రోన్ సదస్సు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. డ్రోన్ తయారీ సంస్థలు, వినియోగదారుల అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. అత్యుత్తమ విధానాలను పరిగణనలోకి తీసుకుని డ్రోన్ పాలసీని తీసుకువస్తామని తెలిపారు. ఏపీని డ్రోన్ తయారీ కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

### ఇంటింటికీ గ్యాస్ సరఫరా..

రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఇంటింటికీ వంట గ్యాస్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని త్వరలోనే పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని దినేశ్కుమార్ చెప్పారు. ఇప్పటికే గ్యాస్ ఉత్పత్తి, సరఫరా కంపెనీలతో సంప్రదింపులు ప్రారంభించామని అన్నారు. గ్యాస్ సరఫరా అనుమతులు సరళీకృతం చేసేందుకు ఒక కొత్త పాలసీని తీసుకురానున్నామని చెప్పారు.

## ప్రజల హక్కుల కోసం పోరాడిన ఏచూరి

- సంతాప సభలో కొనియాడిన వక్తలు

**విజయవాడ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** అధికారం కాదు, సిద్ధాంతాలే ముఖ్యంగా పనిచేసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కొనియాడారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను ఆదివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం(ఎంబీవీకే)లో నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు హాజరై ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ దేశం ఓ గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. తాడిత, పీడిత ప్రజల హక్కుల కోసం ఏచూరి అవిశ్రాంత పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఆయన తెలుగువాడు కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ బేబీ, బీవీ రాఘవులు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# సేవ్ దామగుండం..

- భావి తరాల కోసం ఆ అడవిని కాపాడుకోవాలి
- ధర్నా చౌక్‌లో జేఏసీ నేతల నిరసన

**హైదరాబాద్, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** రాజధానికి అతి దగ్గరలో వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవుల్లో 3 వేల ఎకరాల రక్షిత అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. లేదంటే పర్యావరణవేత్తలు, సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి స్టేషన్ నిర్మాణ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. భావి తరాలకు మంచి ఆరోగ్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. సేవ్ దామగుండం జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిరసన చేపట్టారు. సినీ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, మెతుకు ఆనంద్, సామాజికవేత్త చెరుకు సుధాకర్, సేవ్ దామగుండం జేఏసీ కో ఆర్డినేటర్ రామన్న మాదిగ, నిర్వాహకురాలు గీత హాజరయ్యారు. పరిగి, వికారాబాద్ రంగారెడ్డి జిల్లాల నుంచి ప్రకృతి ప్రేమికులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాడార్ స్టేషన్ కోసం.. దామగుండం అడవిలోని 12 లక్షల చెట్లను తొలగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చాయని వక్తలు ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా జంట నగరాలకు వన మూలికలు అందిస్తున్న అడవిలో.. నరికివేసిన వాటి స్థానంలో 12 లక్షల మొక్కలను నాటుతామని చెప్పడం దారుణమన్నారు.అడవుల నరికివేతకు అనుమతులిచ్చిన రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే తొలిస్థానంలో ఉందన్న సంగతిని గుర్తుచేశారు. ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఎలాంటి ఆరోగ్యం అందిస్తారని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలను పెంచాలంటూ పథకాలు తెస్తూనే.. అడవిలోని 12 లక్షల చెట్లను ఎలా తొలగిస్తారని




నిలదీశారు. ప్రభు త్వం మొండిగా ముందుకెళ్తే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని సేవ్ దామగుండం నేతలు హెచ్చరించారు. ధర్నాలో పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఆదివాసీ సంఘం నేత రవీందర్, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

### అవసరమే.. కానీ, అక్కడొద్దు

దామగుండంలో రాడార్ స్టేషన్ నిర్మాణంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. రాడార్ స్టేషన్ అవసరమేనని, అయితే.. దామగుండంలో కాకుండా మరో ప్రాంతానికి దాన్ని తరలించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు.

# నిజాలు చెప్తే భుజాలెందుకు తడుముకుంటున్నారు



- పొన్నంకు హరీశ్ కౌంటర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** ఎల్లంపల్లి ప్రాజెక్టు తామే పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిష్ప్రయోజనంగా మారిందని, ఎల్లంపల్లి జలాలతోనే మల్లన్నసాగర్ నిండిందని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు హరీశ్ రావు ఆదివారం కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరం కూలిపోయిందంటూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు అదే కాళేశ్వరం వ్యవస్థను మాత్రం బ్రహ్మాండంగా వినియోగించుకుంటూ 'కాళేశ్వరం ప్రాజెక్టు వృథా' అన్న సిద్ధాంతాన్ని వారే అబద్ధమని నిరూపిస్తున్నారన్నారు. నన్ను విమర్శించే పనిలో కాళేశ్వరం ప్రాజెక్టుపై మళ్ళీ తన అవగాహన రాహిత్యాన్ని పొన్నం బయట పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఇవాళ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. మల్లన్నసాగర్ వద్ద నిజాలు చెబితే దానికి పొన్నం భుజాలు తడుముకొని 'మేము ఎత్తిపోసింది కాళేశ్వరం నీళ్ళు కావు ఎల్లంపల్లి నీళ్ళు' అని నీళ్ళు నములుతున్నాడని సెటైర్ వేశారు. ఎల్లంపల్లి నీరే అయినా అవి కాళేశ్వరం నీళ్లే.. ఎత్తిపోసింది కాళేశ్వరం పంపింగ్ వ్యవస్త ద్వారానే అని ఇకనైన పొన్నం ప్రభాకర్ ఒప్పుకోవాలన్నారు.

### 'తాళం వేసితిని .. గొళ్ళెం మరచితిని' అన్న చందంగా..

గత కాంగ్రెస్ పాలనలో ఎల్లంపల్లి ప్రాజెక్టు పేరుకే పూర్తి చేశారు తప్ప నీళ్లు నింపింది లేదు, రైతులకు ఇచ్చింది లేదన్నారు. 'తాళం వేసితిని .. గొళ్ళెం మరచితిని' అన్నట్టు మీరు అన్ని ప్రాజెక్టులను అప్పగించినట్టు ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా నిరుపయోగంగా మాకు అప్పగిస్తే దాన్ని మేము రన్నింగ్ ప్రాజెక్టుగా మార్చామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ, పునరావాసం, హై లెవల్ బ్రిడ్జీ, రహదార్ల నిర్మాణం కోసం 2,052 కోట్ల రూపాయలు వెచ్చించించి.. బరాజ్ ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చిందన్నారు. ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందన్న వాస్తవాన్ని పొన్నం ప్రభాకర్ గుర్తించకపోయినా కరీంనగర్ రైతాంగానికి తెలుసన్నారు. ఎల్లంపల్లి, నంది మేడారం, మిడ్ మానెరు, అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లు ప్రాణహిత ప్రాజెక్టులో భాగమే అని పొన్నం నిజాయితీగా ఒప్పుకున్నందుకు సంతోషమని, ప్రాజెక్టును రీ ఇంజనీరింగ్ చేసినప్పుడు ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మ సాగర్ దాకా అలైన్మెంట్ మార్చలేదని మేము గతంలో ఎన్నోసార్లు చెప్పామన్నారు. సీడబ్ల్యూసీ సలహాల మేరకు ఈ జలాశయాల నిల్వ సామర్థ్యాన్ని పెంచామన్నారు. రీ ఇంజనీరింగ్ తర్వాత ఎల్లంపల్లి ఇప్పుడు కాళేశ్వరంలో భాగం అన్నారు.

### అయితే అసెంబ్లీలో ఉత్తమ్ అబద్ధాలు చెప్పారా?

కాళేశ్వరం మొత్తంగా ఒక సమగ్ర గోదావరి వ్యాలీ అభివృద్ధి ప్రాజెక్టు గానే చూడాలి తప్ప విడివిడి ప్రాజెక్టులుగా చూడడం అనేది అవగాహనారాహిత్యం అవుతుందన్నారు. ఈ సంగతిని పొన్నంతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు గమనిస్తే మంచిదని హితవు పలికారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో ఒక చిన్న భాగమైన మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగిపోతే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కుంగిపోయినట్టు, ప్రాజెక్టు మీద ఖర్చు చేసిన లక్ష కోట్లు వృథా అయిపోయాయని పెద్ద ఎత్తున ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. ఉత్తర తెలంగాణ సీనియర్ నాయకుడిగా పొన్నం ప్రభాకర్ కాళేశ్వరం ప్రాజెక్టులో లింకు-1 పునరుద్దరణపై దృష్టి పెట్టాలి. పునరుద్దరణ పనులు పూర్తి చేసి 2025 వానాకాలం పంట కాలానికైనా లింకు-1 ని వినియోగంలోకి తీసుకు రావాలని సూచించారు. కాళేశ్వరం ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అందిందో మీ నీళ్ళ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వెల్లడించారని ఈ విషయం పొన్నం అప్పుడే మరచిపోయారా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో చెప్పిన లెక్కలు అబద్ధం అయితే శాసన సభ్యులను తప్పుదోవ పట్టించినందుకు ఆయన మీద ప్రివిలేజ్ మోషన్ పెట్టవలసి వస్తుంది. ఈ విషయం మీద పొన్నం గారు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

# 'శ్రీవారి లడ్డూ అపవిత్రం'పై ప్రజాగ్రహం

**మంగళగిరి , సెప్టెంబరు 22 (మనం న్యూస్):** దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తు ల మనోభావాలను దెబ్బతీసిన శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యిని వినియో గించడానికి మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగనే కారణమని ఆరోపిస్తూ బీజేపీ, హిందూ సంఘాలు ఆందోళన బాటపట్టాయి. ఇందులో భాగంగా ఆదివారం బీజేపీ నాయకులు తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్‌ను, వైసీపీ కార్యాలయాన్ని ముట్టడించారు. బీజేపీ, బీజేవైఎం నేతలు, కార్యకర్తలు ఒక్కసారిగా మెరుపు వేగంతో జగన్ నివాసాన్ని చేరుకుని ఆందోళనకు దిగడంతో అక్కడంతా గందరగోళ పరిస్థితి నెలకొంది. కొద్దిసేపు గోవింద నామస్మరణ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేశారు. జగన్, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒకానొక సందర్భంలో జగన్ నివాసంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ప్యాలెస్ ముందు భారీ గేటు మూసివేసి ఉండడంతో తమ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. జగన్ నివాసంలోకి కాషాయ రంగు బాల్స్, చెప్పులు విసిరారు. అనంతరం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జగన్ ఇంటి ముందున్న సెక్యూరిటీ కార్యాలయంపైకి రాళ్లు విసరడంతో కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. హిందువులకు వైఎస్ జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని మంగళగిరి పట్టణ పోలీసు స్టేషన్కు తరలించారు. మంగళగిరికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు బీజేపీ నేతలను పరామర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వున్న కోట్లాది మంది హిందువులను జగన్ మానసిక క్షోభకు గురి చేశాడన్నారు.

తిరుమల శ్రీవారి వద్ద జగన్ 108 ప్రదక్షిణలు చేసి, మోకాళ్లపై కూర్చొని లెంపలేసుకుని హిందువులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తిరుమల ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోని ప్రసాదాన్ని కూడా ఫుడ్ సేఫ్టీ కంట్రోల్కు పంపించి నివేదిక తెప్పించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో బీజేపీ మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే బీఆర్ఎస్ దుకాణం బంద్!

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**భువనగిరి, సెప్టెంబరు 22(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ దుకాణం త్వరలోనే బంద్ అవుతుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆ పార్టీ రోజురోజుకూ చచ్చిపోతోందని చెప్పారు. శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు ఎవరో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. సీఎంపై కేటీఆర్ ఇచ్చిమొచ్చినట్లు మాట్లాడుతూ... రూ.8,888 కోట్లు దుర్వినియోగమయ్యాయని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన నూతన వ్యవసాయ కమిటీ ప్రమాణ స్వీకార సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు, మునిసిపల్ చైర్మన్లు పోతున్నారని, ఆ బాధలోనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ కానుందన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసింది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్రావులేనని ఆరోపించారు. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత ఆ పార్టీదేనన్నారు. కేటీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీపై అభాండాలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లు మునిసిపల్ శాఖ మంత్రిగా పని చేసిన కేటీఆర్ అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోందని, 3 నెలలు ఎన్నికల కోడ్లోనే గడిచిందని చెప్పారు. తాము 6 నెలల్లో రూ.6 వేల కోట్ల అప్పులు చేశామని కేటీఆర్ అంటున్నారని, ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కుంభకోణం వల్లే మేడిగడ్డ ప్రాజెక్ట్ కూలిపోయిందన్నారు. దోపిడీ ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతోనే అమెరికా వెళ్లి, ప్రభాకర్రావును ఇండియాకు రానివ్వడం లేదని ఆరోపించారు. దోచుకు తిన్నోడికి దోపిడీయే కనబడుతుందని, మీ కుటుంబంలా తాము దోచుకోవడం లేదని మంత్రి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలనూ కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకుంటుందని చెప్పారు. గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత కలిసి రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రూ.2 లక్షల కోట్లు దోచుకున్నది. వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. హరీశ్రావు మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ను తీసుకువెళ్లి ఆలేరును ఎడారిగా మార్చారని విమర్శించారు. యువతకు ఉపాధి కోసం ఫార్మాసిటీ అంటూ మోసం చేశారని ఆరోపించారు.

### ప్రసాదాల నాణ్యతలో రాజీపడొద్దు

రాష్ట్రం సుభిక్షంగా, రైతులు సంతోషంగా ఉండాలని లక్ష్మీ నరసింహస్వామి వారిని కోరుకున్నట్లు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం వారు యాదగిరిగుట్ట ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి లడ్డూ ప్రసాదాల నాణ్యతలో రాజీ పడొద్దని ఈ సందర్భంగా మంత్రులు ఆలయ ఈవో భాస్కర్రావుకు సూచించారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. రైతులు బాగుండాలని, వారి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించాలని ఆలయ అధికారులకు సూచించినట్లు చెప్పారు.

## లడ్డూలు, అన్నప్రసాదాల నాణ్యతపై.. నెలపాటు విస్తృత చర్చలు

- నాణ్యమైనది సప్లయ్ చేయాల్సిందేనని స్పష్టీకరణ
- గత ప్రభుత్వంలో ఆపేసిన.. నందిని నెయ్యి కొనుగోలుకు శ్రీకారం

**తిరుమల, సెప్టెంబరు 22 (మనం న్యూస్):** గత ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి లడ్డూప్రసాదాల్లో నెయ్యితో పాటు అన్నప్రసాదాల రుచి తగ్గిందనే భారీ ఫిర్యాదులు భక్తుల నుంచి వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు సీఎం చంద్రబాబు సూచన మేరకు తొలుత లడ్డూలు, అన్నప్రసాదాల నాణ్యతపైనే దృష్టిసారించారు. దాదాపు 30 రోజుల పాటు పోటు కార్మికులు, ప్రొక్యూర్మెంట్ కమిటీ, గతంలో పోటులో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, డెయిరీ విభాగం నిపుణులతో వరుస సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నాణ్యమైన నెయ్యి ఉంటేనే అన్నప్రసాదాల నాణ్యత పెరగడంతో పాటు సువాసన, తాజాతనం వస్తుందని గ్రహించారు. దీంతో టెండరు విధానం ద్వారా టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తున్న ఐదుగురు సరఫరాదారులతో సమావేశం నిర్వహించి నాణ్యమైన నెయ్యే సరఫరా చేయాలని స్పష్టం చేశారు. అయినప్పటికీ సరఫరాదారుల్లో ఒకరైన ఏఆర్ డెయిరీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కల్తీ నె య్యిని సరఫరా చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం కావడంతో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కెలిబ్రేషన్ లేబొరేటరీస్ (ఎన్ఏబీఎల్) గుర్తింపు పొందిన నేషనల్ డెయిరీ డెవలపమెంట్ బోర్డు (ఎన్డీడీబీ) ల్యాబ్కు నెయ్యి శాంపిల్స్ పం పాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే జూలై 6న వచ్చిన రెండు ట్యాంకర్లు, 12వ తేదీన వచ్చిన మరో రెండు ట్యాంకర్లలోని నెయ్యిని తొలిసారిగా ప్రైవేట్ ల్యాబ్కు పంపడం తో కల్తీ జరిగినట్టు తేలింది. వెంటనే ఆ సంస్థను బ్లాక్ లిస్లో పెట్టడంతో పాటు గత ఏడాదిన్నర కాలంపాటు వైసీపీ ప్రభుత్వంలో నిలిపివేసిన నందిని నెయ్యిని కొనుగోలు చేయాలని నిర్ణయించారు. దీంతో ప్రస్తుతం టీటీడీకి నాణ్యమైన నెయ్యి అందుతోంది. ఈ క్రమంలోనే లడ్డూల నాణ్యత కూడా పెరిగిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### నలుగురు నిపుణుల నివేదికతో..

గతంలో కొనుగోలు చేసిన నెయ్యిలో కనీస ప్రమాణాలు లేవని గ్రహించిన ఈవో నెయ్యి కొనుగోళ్ల టెండర్లలో మార్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే లడ్డూలతో పాటు వివిధ రకాల ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి కొనుగోళ్లకు డెయిరీ రంగంలోని నలుగురు నిపుణులతో జూలై 2వ తేదీన కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఎన్డీఆర్ఏ మాజీ ఆచార్యుడు డాక్టర్ సురేంద్రనాథ్, హైదరాబాద్కు చెందిన డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ప్రొఫెసర్ స్వర్ణలత, బెంగుళూరుకు చెందిన డాక్టర్ మహదేవన్ ఉన్నారు. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే నాణ్యమైన నెయ్యి అందుతోంది. నెయ్యిలో ఎస్ విలువలను కమిటీ మార్పు చేసింది.

మనం



## విద్యా సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి



**మహా ముత్తారం,సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** మండలంలోని ప్రభుత్వ విద్యా సమస్యలపై కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్, కి మహా ముత్తారం మండల బిజెపి అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాల్లో ఉన్న సమస్యలపై కేంద్రమంత్రికి వినతి పత్రమును అందజేశారు. ఈ విషయంపై కేంద్రమంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.


## మృతుడి కుటుంబానికి పరామర్శ



**కోహెడ,సెప్టెంబర్ 22,(మనం న్యూస్):**బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి నర్సయ్య తండ్రి పెద్ద పోషయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, మాజీ సర్పంచ్ మంద రాజయ్య,నాయకులు వేల్పుల జాన్,ఆరె జగదీశ్,బస్వరాజు రాజశేఖర్, ముక్క హరిబాబు, శ్రీనివాస్, తలారి రామకృష్ణ, తదితరులున్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- ప్రతి జర్నలిస్ట్‌కి టీజేయూ అండగా ఉంటుంది
- టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా




**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా హాజరయ్యారు. ఈ సమావేశం ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ కి టీ జే యూ అండగా ఉంటుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టీ జే యూ అని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ పథకంలో ఇల్లు కట్టించి ఇవ్వాలని, జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్ట్ లకు గౌరవ వేతనం కూడా ఇవ్వాలని, జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు రూ.15 వేల పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశం అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, టీ జే యూ జిల్లా మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి, టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి, టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్, టీ జే యూ మండల అధి కార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్, టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్, టీ జే యూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్, టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్, టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్, టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్, వస్తుపుల నరేష్, నోముల మల్లేష్ గౌడ్, నోముల క్రాంతి గౌడ్, టీ జే యూ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్, టీ జే యూ మండల ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి, టీ జే యూ మండల కార్యదర్శి సూదగాని హరికృష్ణ, టీ జే యూ మండ ల కార్యవర్గ సభ్యులు చిలుకూరి మోహన్, సూరిగళ్ల రమేష్, టీ జే యూ అడ్డగుడూర్ మండల అధ్యక్షులు చింత సుధాకర్, టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి కాటుకురి వేణు, టీ జే యూ తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్, టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు పిడుగు బాబు, టీ జే యూ మోట కొండూరు మండల ఉపాధ్యక్షులు అక్బర్, టీ జే యూ మోత్కూర్ మండల కమిటీ సభ్యులు చింతల నర్సయ్య, జక్కుల పరుష రాములు తదితరులు పాల్గొన్నారు.

# పాపం.. పంచాయతీ కార్యదర్శులు

- గ్రామాల్లో అన్ని శాఖల బాధ్యతలు వారిపైనే...
- విధుల భారం.. నిధుల లేమి..
- అప్పులు చేసి మరీ.. పంచాయతీ పనులు
- పనుల భారం తగ్గించండి : కార్యదర్శులు

**కోహెడ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):**గ్రామ పంచాయతీ కార్యద ర్శులు, రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టి అమలు చేయాలన్న ముం దుగా గుర్తుచ్చేది గ్రామ కార్యదర్శులు. పంచాయతీ రాజ్ శాఖ తరుపున నియమించబడినప్పటికీ సంబంధించిన అన్ని శాఖల పనులు చేయాల్సిన పరిస్థితి పంచాయతీ కార్యదర్శులకు ఏర్పడింది. గతంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సహాయకులు, వీఆర్వోలు ఉండేవారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి వివిధ పథకాల అమలు సమాచార సేక రణ..గ్రామాల్లో సాంఘీక, ఆర్థిక, సామాజిక అంశాలలో వివరాలు సేకరి ంచి రెవెన్యూ శాఖకు అందించే వారు. కానీ గత సర్కార్ వీఆర్ఏ, వీఆర్ వోలను రద్దు చేయడంతో పనుల భారం మొత్తం పంచాయతీ కార్యదర్శు ల పై పడింది.

### విధుల భారం...నిధుల లేమి......

గ్రామ పంచాయతీలలో ఏ పని చేయాలన్నా నిధులు ఉండాలి. కానీ గత కొన్ని నెలలుగా గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావటం లేదు. 2024 జనవరి నెలలో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. అప్పటి నుంచి పంచాయతీలకు రావాల్సిన గ్రాంట్లు నిలిచిపోయాయి. కానీ పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు మాత్రం లక్షా ్యలను నిర్దేశించి సమయంలో చేయాలని ఒత్తిడి చేయడంతో కార్యదర్శులు ఇటు ఆర్థిక భారంతో పాటు ఒత్తిడికి గురై ఇబ్బందులు పడుతున్నారు.




### ఇతర శాఖల పనులూ చేయాల్సిందే.......

పంచాయతీ కార్యదర్శులు తమ శాఖ రోజువారి పనులతో పాటు ఇతర శాఖలకు చెందిన పనులు కూడా చేయాల్సి వస్తుంది. మరుగుదొడ్ల సర్వే, వ్యవసాయశాఖకు సంబంధించిన సర్వేలు కార్యదర్శుల మెడకు చుట్టుకున్నాయి. వీటితో పాటు విద్యాశాఖకు సంబందించిన మరికొన్ని పనులు అప్పగించారు. ఇప్పటికే పాఠశాలలో మౌళిక వసతుల కల్పన, పరిశుభ్రత తదితర పనులు నిర్వహించాల్సి వస్తుంది. ఇది వరకు గ్రామాల్లో కల్యాణలక్ష్మి, షాధీముబారక్‌లకు సంబంధించిన విచారణ బాధ్యతలు వీఆర్‌వోలు చేపట్టేవారు. ప్రస్తుతం ఈ వ్యవస్థ లేకపోవటంతో ఈ బాధ్యతలు కూడా పంచాయతీ కార్యదర్శుల పై మోపారు. గ్రామాల్లో జరిగిన వివాహాలను రిజిస్టర్ చేయటం, సంబంధించి ధృవపత్రాలు జారీ చేయటం వివాహం జరిగిన గ్రామం, ప్రదేశం తదితర అంశాలను విచారణ చేసి ధృవీకరించటం ఇలాంటి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### అందోళనలో పంచాయతీ కార్యదర్శులు......

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలన మొదలు నుంచి ఇప్పటి వరకు నిధులు రాక కార్యదర్శులు వారి జీతంతో పాటుగా అప్పులు చేసి మరీ పనులు నిర్వహిస్తున్నారు. గత కొన్ని నెలలుగా స్టేట్ ఫండ్ (ఎస్ఎఫ్‌సి ఫైనాన్స్) నిలుపుదల చేయడం, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర నిధులు మంజూరు చేయకపోవడంతో పారిశుద్ధ్యం, డ్రైనేజీ పూడికతీత, నీటి సరఫరాకు సంబంధించిన రిపేర్లు, మోటర్ రిపేర్లు, ట్రాక్టర్ ఆయిల్, రిపేర్లు, వీధి దీపాల నిర్వహణ, కొత్త వీధి దీపాల ఏర్పాటు, వంటి అనేక పనులకు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో అప్పులు చేసి మరి పనులు చేశామని పంచాయతీ కార్యదర్శులు గోడు వెళ్ళబుస్తున్నారు.

### పనుల భారం తగ్గించండి...

పనుల భారం తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు. పంచాయతీ రాజ్ శాఖ సంబంధించి తాము అన్ని బాధ్యతలు నిర్వహిస్తున్నామని, ఇతర శాఖలకు సంబంధించి పనులు కూడా చేయాలని ఒత్తిడి చేయడం భావ్యం కాదని కార్యదర్శులు వాపోతున్నారు. తమ శాఖలో పనుల ఒత్తిడి ఉన్నప్పటికీ ఏ ఇతర శాఖ కూడా తమకు సహాయం చేయటం లేదని పేర్కొంటున్నారు.

# అండగా వుంటా... బండి సంజయ్ భరోసా



- కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి

**మహాదేవపూర్. సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** రాష్ట్రం లోని భారతీయ జనతా పార్టీకార్యకర్తకు ఆపద వచ్చిన బండి సంజయ్ అండగా ఉంటాడని ఆకార్యకర్త కుటుంబాల్లో బండి సంజయ్ కూడా ఒక్కడే నని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూమర్ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కార్యకర్త బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మంథన రాజేందర్ గుండె పోటుతో మరణించగా ఆయన కుటుంబాన్ని ఆదివారం నాడు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కరీంనగర్ ఎం పి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆకుటుంబానికి నేనున్నానంటూ పూర్తి భరోసా కల్పించారు. రాజేందర్ కుటుంబానికి బండి సంజయ్ అండగా ఉంటాడని కేవలం రాజేందరే కాదు రాష్టం లోని ఏ కార్యకర్త కు అపదొచ్చిన నేనున్నానని భరోసా కల్పించారు. పార్టీకి. నాయకులకు కార్యకర్తలే మూల స్తంభాలని క్రమశిక్షణ లేని కార్యకర్తలులేకుంటే నాయకులు కాని పార్టీలు కాని మనుగడ కొనసాగించాలివని అలాంటి కార్య కర్తలకు. వారి కుటుంబాలకు స్పందించాల్సిన అవసరం నాయకులపై ఉందని ఆయన అన్నారు. జెండాలు మోసిన వ్యక్తిగా కార్యకర్త కష్టాలు నాకు తెలుసని. నేను ఏ సాధ్యయిలో వున్న ఆవిధమైన కార్యకర్తలకు. వారి కుటుంబాలకు బండి సంజయ్ అండగా ఉంటాడని ఆయన అన్నారు. ఆయన పర్యటనలో భాగంగా మహాదేవపూర్ చేరుకున్న ఆయన మెదటగా మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో స్వామి వారి నిదర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రాజేందర్ మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీధర్ కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట పెద్దపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు చందు పట్ల సునీల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి, మంథని నియోజకవర్గ ఇంచార్జి మల్కా మోహన్ రావు సీనియర్ నాయకుడు సత్య ప్రకాష్ వెన్నం పల్లి పాపయ్య, నిశిదర్ రెడ్డిలతో పాటు పలు మండలాలకు చెందిన పార్టీ నాయకులు మహేష్ రెడ్డి, బొల్లం కిషన్. దుర్గం తిరుపతి. పూర్ణ చందర్,నిరంజన్, శ్రీమాన్ నారాయణ,అడప లక్ష్మి నారాయణ, కొక్కు శ్రీనివాస్, మనోజ్, సంపత్,రవి, రఘు, క్రాంతి మధు, తదితరులు పాల్గోన్నారు.


# ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో లేరు

- బీఆర్ఎస్ నేతల భవిష్యత్తు అంధకారమే
- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు

**హుస్నాబాద్,సెప్టెంబర్ 22,(మనం న్యూస్):**ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని, స్థానిక ఎన్నికల్లోనూ ఓడిపోతారనే భయంతోనే బీఆర్ఎస్ సమావేశాలు పెట్టుకుని కార్యకర్తలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు ఆరోపించారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బంక చందు మాట్లాడుతూ హుస్నాబాద్‌ను పదేండ్లలో మీరు ఏమి అభివృద్ధి చేసారంటూ ప్రశ్నించారు. 8 నెలల్లోనే మా నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధి పనులకు రూ.900 కోట్లు తీసుకొచ్చిన నాయకుడు అంటూ కొనియాడారు. హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుంటే అసత్య ఆరోపణలు చేయడం తగదు అంటూ హెచ్చరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందివ్వాలనే సంకల్పంతో ఇప్పటికే రూ.437 కోట్లు నిధులు మంజూరీ పనులు వేగవంతంగా చేపిస్తున్నారని తెలిపారు. మహాసముద్రం గండి, ఎల్లమ్మ చెరువులను టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు పూర్తి అయ్యాయి అన్నారు. దసరా కానుకగా రైతులకు రైతుబంధు ఇవ్వబోతుందన్నారు. ఆనంతరం చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ధృతరాష్ట్రుని కౌగిలిలో ఉండకుండా నిజాన్ని గ్రహించాలన్నారు. హుస్నాబాద్ అంటే పొన్నం...పొన్నం అంటే హుస్నాబాద్ అన్నారు. పొన్నం ప్రభాకర్ మాకు ఎమ్మెల్యే అయ్యి ఉంటే బాగుండు అని వేరే ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. మంత్రి పై ఆరోపణలు చేయడం కాదు అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో కౌన్సిలర్‌లు కోమటి స్వర్ణలత, వల్లపు రాజు, నాయకులు భీక్యానాయక్, బూరుగు కిష్టస్వామి, పోతుగంటి బాలయ్య, గాజుల చంద్రయ్య, పంపర సంపత్, ముప్పిడి రాజిరెడ్డి, గట్టు రాములు, భూక్య రమేష్ నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



# గ్రామీణ వైద్యులు నిబంధనలు పాటించాలి



**మహా ముత్తారం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** గ్రామీణ వైద్యులు నియమ, నిబంధనలు పాటించాలని,పరిమితినికి మించిన వైద్యం చేయొద్దని,ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీదుదొడ్ల రాజు,జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ సూచించారు. ఆదివారం మహాముత్తారం మండలంలోని యమాన్ పల్లి గ్రామ పరిదిలోగల సమ్మక్క సారలమ్మ గద్దెల ఆవరణలో మండల అధ్యక్షుడు కాసర్ల రాజ్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడారు ప్రభుత్వం గ్రామీణలకు వ్యతిరేకంగా లేదన్నారు.పారా మెడికల్ శిక్షణ తరగతులు పున :ప్రారంభం కోసం ఆయా నియోజకవర్గ వర్గాల్లో, మండలాల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేయాలన్నారు.గ్రామీణ వైద్యులు ఐక్యంగా ముందుకు వెళుతు హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇసి మెంబర్ రవి,లక్ష్మన్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్,ఉపాధ్యక్షుడు రవి,కోశాధికారి సమ్మయ్య,రంగయ్య,రమేష్, పాల్గొన్నారు.

# విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామం లోని మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దివంగత కీ. శే. బొమ్మరబోయిన రామారావు ఆదివారం నాడు ప్రథమ సంవత్సరీకరం సందర్భంగా ఏర్పాటు చేసిన వారి విగ్రహాన్ని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆవిష్కరించారు. అనంతరం వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు.. వారి వెంట డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పీటీసీ లు కుర్రా సేవ్య నాయక్, అంగోతు లలిత హాతీరాం నాయక్, నాయకులు కొత్త మర్రెడ్డి, కుర్రా శ్రీను, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు బండి వెంకటేశ్వర్లు, పోలు నాగార్జున, కందుల నాగిరెడ్డి, మాజీ ఎం పీటీసీ కొర్ర కాంతి కృ ష్ణకాంత్, పేర్ల లింగయ్య, బాలలక్ష్మి సత్య నారాయణ, కనిగిరి శ్రీను, కీ. శే. బొమ్మరబోయిన రామారావు గారి సతీమణి తాజా మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన నాగేంద్రమ్మ,భీమా, స్వామి, సీతా రామయ్య, కేశబోయిన కొండలు, అంకాల కాశయ్య, బొమ్మరబోయిన నాగేశ్వర రావు, బొమ్మరబోయిన గోపాలకృష్ణ, మధు, నాగరాజు, రమావత్ వినోద్, బాల సైదు లు తదితరులు ఉన్నారు.



## రెయిన్‌బో పాఠశాలలో పింక్ కలర్ డే




**కొండమల్లేపలి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్‌లో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పింక్ కలర్ డేను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో విద్యార్థిని ,విద్యార్థులు పింక్ కలర్ దుస్తువులలో అందరిని అలరించే విధంగా పాఠశాలకు రావడం జరిగింది. ముఖ్యంగా ఇందులో కిండర్ గార్డెన్ చిల్డ్రన్స్‌కి వివిధ రకాల చిత్రాల ద్వారా, పాటలు ,నృత్యాలు, కార్యకలాపాల ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా చూపించి పింక్ కలర్‌పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం ఆనంద రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు రంగులపై అవగాహనను, వాటి యొక్క ప్రాముఖ్యతను వివరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఫర్వీన్ సుల్తానా, డ్రాయింగ్ టీచర్ ఉమామహేశ్వరి, సుష్మ, మాధవి, సుజాత ,లలిత, శోభారాణి, శోభారాణి ,దీపిక, సరస్వతి ,స్వాతి ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్య క్రమం విజయవంతం చేశారు.

## సేవలు అభినందనీయం




**భువనగిరి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** పారి శుద్ధ్య కార్మికుల సే వలు అభినం దనీయమని భువనగిరి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ పంగ రెక్క స్వామి అన్నారు. ఈ సందర్భంగా శనివారం జంఖాన్న గూడెం దర్గా లోపల మున్సిపల్ వారి జేసీబీ సహా యంతో చెత్త, గడ్డి ,పిచ్చి చెట్లు తీసివే శారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పంగరెక్క స్వామి మాట్లాడుతూ ఏరియా జవా న్, కార్మికులకు పారిశుద్ధ్య పనులు, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్ర మాలు చేపట్టడంతో వార్డును సుంద రంగా తీర్చిదిద్దడం సంతోషంగా ఉం దన్నారు. వారి సేవలు అభినందనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన బూడిద రవి కుటుంబాన్ని పరామర్శించి పదవ తరగతి బ్యాచ్ 2007-08 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు 30,000 రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శ్యాం, కుమార్, రవి, నరేష్, నరసింహ, రాంబాబు పాల్గొన్నారు.

# నిలబడతాం.. బలపడతాం



వాషింగ్టన్, సెప్టెంబరు 22: 'క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం'' అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో-పసిఫిక్ రీజియన్లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. 'ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం'' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ రీజియన్లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో-పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్ల)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు.

## క్వాడ్ దేశాధినేతల సంయుక్త ప్రకటన

ఈ సదస్సులో క్వాడ్ దేశాధినేతలు ఈశాన్య, దక్షిణాసియా, పసిఫిక్ దీవుల్లో పరస్పర సహారాన్ని అందిపుచ్చుకోవాలని నిర్ణయించారు. మారిటైమ్ ఇనిషియేటివ్ ఫర్ ట్రైనింగ్ ఇన్ ఇండో-పసిఫిక్ (మైత్రి)ని క్వాడ్ దేశాధినేతలు సంయుక్తంగా ప్రకటించారు. ఇకపై ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని సముద్ర జలాల్లో భద్రత, అంతర్జాతీయ చట్టాల అమలు, చట్టవ్యతిరేక చర్యల నిర్మూలనకు చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం భారత్, అమెరికా, జపాన్ కోస్ట్‌కార్డులు, ఆస్ట్రేలియా సరిహద్దు దళం సంయుక్తంగా పనిచేస్తాయి. 2025లో మైత్రి శిక్షణ కార్యక్రమాలను భారత్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. సముద్రాల్లో క్వాడ్ పోర్టులను ఏర్పాటు చేసి, పరస్పరం సహకరించుకోవాలని నలుగురు నేతలు సంకల్పించారు. దీనిపై ముంబైలో 'క్వాడ్ ప్రాంతీయ పోర్టులు-రవాణా సదస్సు'ను నిర్వహించాలని నిర్ణయించారు. క్వాడ్ ఇండో-పసిఫిక్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్ పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని నిర్ణయించారు. ఇండో-పసిఫిక్ ప్రాంత నిపుణులకు ఇస్తున్న ఫెలోషిప్‌ల సంఖ్యను 2,200కు పెంచాలని క్వాడ్ దేశాధినేతలు నిర్ణయించారు. ఇండో-పసిఫిక్ రీజియన్లో సెమీకండక్టర్ల సప్లయ్ చైన్ ఏర్పాటు తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు.

## 'విల్మింగ్టన్ డిక్లరేషన్'లో పాకిస్థాన్‌పై నిప్పులు

క్వాడ్ దేశాధినేతలు 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరిట సీమాంతర ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా పరోక్షంగా పాకిస్థాన్ చర్యలపై నిప్పులు కురిపించారు. 26/11 ముంబై ఉగ్రదాడులు, పఠాన్‌కోట్ దాడి గురించి ప్రస్తావించారు. అదే సమయంలో చైనా, ఉత్తరకొరియాల తీరును కూడా పరోక్షంగా ఎండగట్టారు. రష్యాకు ఉత్తర కొరియా ఆయుధ సంపత్తిని అందజేస్తున్న విషయాన్ని ఆయా దేశాల పేర్లను ప్రస్తావించకుండా విమర్శించారు.

## వచ్చే ఏడాది భారత్‌లో..

క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. నిజానికి ఈ సంవత్సరం భారత్ వంతు కాగా.. తన పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తన స్వస్థలంలో సమ్మిట్‌కు అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ విజ్ఞప్తి చేశారు. దాంతో.. వచ్చే ఏడాది సదస్సును భారత్‌లో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

## మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం

విల్మింగ్టన్‌లో శనివారం బైడెన్-మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన విషయం తెలిసిందే..! ఈ చర్చల్లో భాగంగా మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం కురిపించినట్లు విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన.. శాంతికోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించినట్లు వివరించారు. కొవిడ్ సమయంలో 'టీకా మైత్రి' మొదలు.. ఇటీవలి జీ20 సమ్మిట్ వరకు ప్రపంచ క్షేమం కోసం భారత్ చేస్తున్న కృషిని కొనియాడినట్లు పేర్కొన్నారు. ఇరువురు నేతల భేటీలో.. సెమీకండక్టర్లు మొదలు.. అంతరిక్షం దాకా పలు అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. భారత్-అమెరికా మధ్య కీలకమైన రక్షణ, క్లీన్ ఎనర్జీ, గ్లోబల్ హెల్త్‌పై ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస)లో భారత్ శాశ్వత సభ్యత్వానికి కృషిచేస్తానని బైడెన్ పేర్కొన్నట్లు వివరించారు.



## తప్పిన రైలు ప్రమాదం..

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: దేశవ్యాప్తంగా పలు చోట్ల రైళ్ల పట్టాలు తప్పించేలా జరుగుతున్న కుట్ర కోణాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు గత కొంత కాలంగా రైళ్ల పట్టాలు తప్పేలా రైల్వే ట్రాకులపై ప్రమాదకర వస్తువులు ఉంచుతూ హడలెత్తిస్తున్నారు. రైలు పట్టాలపై డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు ఉంచిన ఘటనలు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్లో చోటుచేసుకున్నాయి. జమ్మూకశ్మీరు నుంచి కర్ణాటకకు సైనికులతో వెళ్తున్న ప్రత్యేక రైలు.. మధ్యప్రదేశ్‌లోని సగ్‌ఫతా రైల్వే స్టేషన్ సమీపంలో ఉండగా పట్టాలపై డిటోనేటర్లను గుర్తించారు. వాటిని గమనించిన డ్రైవర్ రైలును కొద్దిసేపు ఆపి, స్టేషన్ మాస్టర్కు సమాచారం ఇచ్చారు. ఈ ఘటన బుధవారం జరిగిందని రైల్వే అధికారులు తెలిపారు. ఆ డిటోనేటర్లు హానికరమైనవి కాదని, అయినా అవి పట్టాలపై ఎందుకు ఉంచారనే విషయమై దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. ఇదిలా ఉండగా.. తాజాగా ఇటువంటి ఘటనే మరోసారి వెలుగు చూసింది. ఉత్తరప్రదేశ్లోని ప్రేమ్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం ఉదయం 5:50 గంటల సమయంలో యూపీలోని కాన్పూర్ నుంచి ప్రయాగ్ రాజ్ వైపు గూడ్స్ రైలు వెళ్తుండగా పట్టాలపై గ్యాస్ సిలిండర్‌ను లోకో పైలట్ గుర్తించాడు. వెంటనే అప్రమత్తమై ఎమర్జెన్సీ బ్రేకులు వేసి ట్రైన్‌ను ఆపాడు. అనంతరం అధికారులకు సమాచారం చేరవేయడంతో అక్కడికి చేరుకున్న సెక్యూరిటీ సిబ్బంది ట్రాక్‌పై ఉన్న సిలిండర్‌ను తొలగించి తనిఖీ చేశారు. అది 5 లీటర్ల సామర్థ్యం కలిగిన ఖాళీ సిలిండర్‌గా వారు గుర్తించారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశాలిచ్చినట్లు నార్త్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. రైళ్లను పట్టాలు తప్పించేలా వరుసగా జరుగుతున్న ఘటనలపై ప్రభుత్వం, అధికారులు సీరియస్ ఆదేశాలు ఇచ్చినా ఇలాంటివి ఆగకపోవడంతో రైల్వే ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూపీలో ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారి.


ఈ నెల 8న కళింది ఎక్స్‌ప్రెస్ వెళ్లే మార్గంలో పట్టాలపై గ్యాస్ సిలిండర్ను ఉంచిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతుండడంతో రైలు ప్రమాదాలకు ఉగ్రవాదులు కుట్ర పన్నారా? అన్న కోణంలోనూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ జరుపుతోంది.

## శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనూర దిసనాయకే
### దేశ చరిత్రలో తొలి మార్క్సిస్ట్ నేతగా రికార్డు



కొలంబో, సెప్టెంబరు 22: శ్రీలంక నూతన అధ్యక్షుడిగా మార్క్సిస్ట్ నేత, జనతా విముక్తి పెరమన(జేవీపీ) నాయకుడు అనూర కుమార దిసనాయకే ఎన్నికయ్యారు. దేశ చరిత్రలో అధ్యక్ష పీఠాన్ని అధిరోహించబోతున్న తొలి మార్క్సిస్ట్ నాయకుడిగా ఆయన రికార్డు సృష్టించారు. ఆదివారం జరిగిన ఎన్నికల ఫలితాల లెక్కింపులో తన సమీప ప్రత్యర్థి సమగి జన బలవేగయ(ఎస్‌జేబీ) నాయకుడు సజిత్ ప్రేమదాసపై ఘన విజయం సాధించారు. శనివారం జరిగిన ఎన్నికల్లో దిసనాయకే గెలుపొందినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ప్రతిపక్ష నేత సజిత్ ప్రేమదాస రెండో స్థానంలో నిలిచారని తెలిపింది. దిసనాయకే దేశ తొమ్మిదో అధ్యక్షుడిగా సోమవారం ప్రమాణస్వీకారం చేస్తారని జేవీపీ ప్రకటించింది. అవినీతి నిర్మూలన నినాదం, దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెడతానని అనూర చేసిన వాగ్దానాలు యువ ఓటర్లను అమితంగా ఆకట్టుకున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మీడియాతో దిసనాయకే మాట్లాడుతూ.. జాతి ఐక్యత కోసం కలిసి పోరాడుదాం అన్ని పిలుపునిచ్చారు. కాగా, రాజపక్సా కాలం నాటి పరిస్థితుల వల్ల ఏర్పడ్డ రాజకీయ శూన్యత, ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టేకించడం వంటి సవాళ్లను దిసనాయకే ఎదుర్కొబోతున్నారు. కాగా, ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ఆధారంగా శ్రీలంక అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. శనివారం జరిగిన ఎన్నికల్లో విజయానికి అవసరమైన 50 ఓట్లు ఏ అభ్యర్థి సాధించకపోవడంతో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. దేశ చరిత్రలోనే మొదటిసారిగా రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగిందని ఎన్నికల ప్రధాన అధికారి ఆర్ఎంఏఎల్ రత్నాయకే ప్రకటించారు. కాగా, ఈ ఎన్నికల్లో 38 మంది పోటీ చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే 17.41 శాతం ఓట్లతో తొలి రౌండ్లో పోటీ నుంచి నిష్క్రమించారు.

# భారత్‌ను ఆపడం ఎవరితరం కాదు..



న్యూయార్క్, సెప్టెంబరు 22 : మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్‌ను ఆపడం ఎవరితరం కాదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మూడో సారి ప్రధానిగా ఎన్నికైన తన ముందు మహోన్నత లక్ష్యాలున్నాయని వివరించారు. ఆదివారం ఆయన న్యూయార్క్‌లో ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన 'మోదీ-యూఎస్- ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 15 వేల మంది భారతీయులు పాల్గొన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ పుష్ప-1లోని 'శ్రీవల్లి' పాటతో ఆహూతులను ఉర్రూతలూగించగా.. ఆయన 'హర్ ఘర్ తిరంగా' పాటను ఆలపిస్తుండగా.. ప్రధాని మోదీ వేదికపైకి చేరుకున్నారు. మోదీ కూడా పుష్ప గురించి మాట్లాడారు. 'పుష్ప అంటే.. ప్రోగ్రెసివ్ భారత్.. అన్‌స్టాపబుల్ భారత్, స్పిరిచ్యువల్ భారత్, డెడికేటెడ్ భారత్, హ్యూమానిటీ ఫస్ట్ భారత్, ప్రాస్పరస్ భారత్' అని వివరించారు. ప్రవాస భారతీయులు ఎల్లప్పుడూ దేశానికి బలమైన బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలోని భారతీయుల నైపుణ్యాలు, నిబద్ధత సాటిలేనివని.. వారు ఇరుదేశాలను అనుసంధానించినట్లు చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. న్యూయార్క్ వేదికగా నిర్వహించిన 'మోదీ యూఎస్- ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈమేరకు ప్రసంగించారు. తాను ఎటువంటి పదవుల్లో లేని సమయంలోనే అగ్రరాజ్యంలోని దాదాపు 29 రాష్ట్రాల్లో పర్యటించినట్లు ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. ప్రధానిగా అమెరికా పర్యటనల్లో భాగంగా ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగించిన కార్యక్రమాలను ప్రస్తావించారు. ఇక్కడి భారతీయులు ప్రతిసారీ పాత రికార్డులను చెరిపేశారని పేర్కొన్నారు.


అమెరికాలో భారతీయుల శక్తి సామర్థ్యాలను తాను అర్థం చేసుకుంటానని ప్రధాని మోదీ అన్నారు. డజన్ల కొద్దీ భాషలు, మాండలికాలు, అన్ని మతాలు, విశ్వాసాలున్న దేశానికి చెందిన తాము.. ఒక్కటిగా ముందుకు కదులుతున్నట్లు పేర్కొన్నారు. ఇక భారత్ డిజిటల్ విప్లవాన్ని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా యూపీఐ, 5జీ నెట్‌వర్క్ అమలు తీరును ఆయన ప్రశంసించారు. '5జీ నెట్‌వర్క్ అమలులో అమెరికా కంటే భారత్ ఎంతో ముందుంది. రెండేళ్లలోనే భారత్ 5జీ నెట్‌వర్క్‌ను అంతటా విస్తరించింది. డిజిటల్ వ్యాలెట్స్‌ను భారతీయులు ఇప్పుడు ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థ 'యూపీఐ' భారత్లో ఉంది' అన్నారు. 'మేడిన్ ఇండియా సెమీ కండక్టర్లు' ప్రపంచ వ్యాప్తంగా విక్రయించడానికి ఎంతో దూరం లేదన్నారు. ఇక భారతీయుల 'నమస్తే' అనే పదం ప్రపంచవ్యాప్తం అయిందన్నారు. లోకల్ నుంచి గ్లోబల్‌కు వెళ్లిందన్నారు. ఇక భారత్లో ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలను మోదీ ప్రస్తావించారు. 'అబ్ కీ బార్' అనగానే ప్రేక్షకులు 'మోదీ సర్కార్' అంటూ హోరెత్తించారు. ప్రవాస భారతీయుల సహకారాన్ని మోదీ ఎంతో అభినందించారు. వారు ఎక్కడున్నా దేశానికి సహాయసహకారాలు అందిస్తారన్నారు.

ఇక అమెరికాతో భారత్ సంబంధాల గురించి మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రధాని మోదీ కొత్త అర్థం చెప్పారు. ఏఐ అంటే అమెరికా-ఇండియా స్పిరిట్ అని పేర్కొన్నారు. ఇది ప్రపంచంలో కొత్త 'ఏఐ' శక్తి అన్నారు. ప్రపంచమంతా ఒక్కటే అనే వసుధైక కుటుంబం అనే భావనను భారత ప్రజలు ఎక్కడున్నా కొనసాగిస్తారని ప్రశంసించారు. భారతీయులు ఎక్కడికి వెళ్లినా అక్కడివారితో కుటుంబ సభ్యుల్లా కలిసిపోతారన్నారు. వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం, జీవించడం, దాన్ని అమలు చేయడం వంటివి మన విలువల్లోనే ఉన్నాయన్నారు. ఎక్కడ ఉన్నా, ఎన్ని భాషలు మాట్లాడినా చివరికి తాము భారతీయులమనే బలమైన భావన కొనసాగిస్తారన్నారు. 'నా జీవితంలో నేను ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అవుతానని ఊహించలేదు. ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపడతానని అనుకోలేదు. మూడోసారి ప్రధానిగా ఎన్నికైన నా ముందు మహోన్నతమైన లక్ష్యాలున్నాయి. మూడో ఆర్థిక శక్తిగా భారత్‌ను తయారు చేస్తాం. 5జీ టెక్నాలజీలో అమెరికా కంటే ఎక్కువ నెట్‌వర్క్‌ను కవర్ చేస్తున్నాం' అని వివరించారు.

ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రవాస భారతీయులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు దేవీశ్రీ ప్రసాద్ తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

ప్రధాని మోదీ నేడు న్యూయార్క్‌లోని ఐరాస జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'నుద్దేశించి ప్రసంగించనున్నారు.

## జో బైడెన్ దంపతులకు.. మోదీ అరుదైన బహుమతులు




యూఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్ దంపతులకు ప్రధాని మోదీ అరుదైన బహుమతులను అందించారు. క్వాడ్ సదస్సులో భాగంగా 3 రోజుల పర్యటన కొరకు మోదీ అమెరికాకు వెళ్ళిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా డెలావర్ లోని నివాసంలో బైడెన్ ను కలిసిన మోదీ.. ఆయనకు వెండితో చేసిన రైలు నమూనాను బహుమతిగా ఇచ్చారు. దీనిని మహారాష్ట్ర హస్త కళాకారులు తయారుచేశారు. అలాగే బైడెన్ సతీమణి జిల్ బైడెన్‌కు జమ్మూకాశ్మీర్ లో తయారు చేసిన పష్మినా శాలువాను బహుమతిగా అందించారు. బైడెన్ కు బహూకరించిన రైలు మోడల్ (నమూనా) 92.5 శాతం సిల్వర్ మెటల్ ను ఉపయోగించి తయారు చేయగా.. ఈ రైలు నమూనాపై హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఢిల్లీ-డెలావర్, ఇండియన్ రైల్వేస్ అని రాసి ఉంది. అయితే దీన్ని ఫిలిగ్రీ వర్క్ వంటి సంప్రదాయ పద్ధతుల ద్వారా రూపొందించారు.

## యూత్ కాంగ్రెస్ కొత్త జాతీయ అధ్యక్షుడు
### ఉదయ్ భాను చిబ్‌ను నియమించిన ఏఐసీసీ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా ఉదయ్ భాను చిబ్‌ను నియమించారు. ఈ మేరకు ఆదివారం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా ఉదయ్ భాను చిబ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. పదవీ విరమణ చేసిన అధ్యక్షుడు శ్రీనివాస్ బివి సహకారాన్ని పార్టీ అభినందిస్తుందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

### ఉదయ్ భాను చిబ్ ఎవరు?

జమ్మూ కాశ్మీర్‌కు చెందిన కాంగ్రెస్ నేత ఉదయ్ భాను చిబ్ గతంలో జమ్మూ కాశ్మీర్ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్‌కు చీఫ్‌గా పనిచేశారు. అదేవిధంగా జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని ఉదయ్ భాను చిబ్బు కలిసిన కొద్ది రోజుల తర్వాత తాజాగా ప్రకటన వెలువడటం ఆసక్తిగా మారింది. జమ్మూ కాశ్మీర్లో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఉదయ్ భాను చిబ్ యూత్ కాంగ్రెస్ చీఫ్‌గా ప్రముఖ పాత్ర వహిస్తారని నియమించినట్లు సమాచారం. మరోవైపు జమ్మూ కాశ్మీర్ ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీలో కూడా చిబ్ పనిచేశారు.

# మా నిజాయితీపై మోదీ దాడి!

### కుట్రతో ఆప్ నేతలను జైలుకు పంపుతున్నారు
### నాకు సొంత ఇల్లు కూడా లేదు.. డబ్బు సంపాదించలేదు
### తోలుమందం నేతలపై అవినీతి ఆరోపణలు ప్రభావం చూపవు
### నాపై ప్రభావం చూపుతాయి.. అందుకే రాజీనామా చేశా: కేజ్రీవాల్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: ప్రధాని మోదీ కుట్రతో తన నిజాయితీపై దాడి చేస్తున్నారని, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను జైలుకు పంపుతున్నారని ఆ పార్టీ అధినేత కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీ సీఎం పదవి నుంచి వైదొలగిన తర్వాత తొలిసారిగా ఆయన ప్రజల ముందుకు వచ్చారు. ఆదివారం ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిర్వహించిన సభలో కేజ్రీవాల్ మాట్లాడుతూ 'గత పదేళ్లుగా మేం ప్రభుత్వాన్ని నిజాయితీగా నడుపుతున్నాం. దీంతో మాపై గెలవాలంటే మా నిజాయితీపైనే దాడి చేయాలని మోదీ భావించారు. అందుకే కేజ్రీవాల్, సిసోడియా, ఇతర ఆప్ నేతలను అవినీతిపరులుగా నిరూపించేందుకు, వారందరినీ జైల్లో పెట్టేందుకు మోదీ కుట్ర పన్నారు. గత పదేళ్ల పాలనలో నేను డబ్బు సంపాదించలేదు. గౌరవాన్ని, ప్రజల ప్రేమను మాత్రమే సంపాదించాను. దేశ రాజకీయాలను మార్చడానికి, భారత మాత కోసం నేను రాజకీయాల్లోకి వచ్చాను. డబ్బు సంపాదించాలనుకుంటే.. ఐటీశాఖ ఉద్యోగంలో ఉన్నప్పుడే ఆ పని చేసేవాడిని. తోలుమందం నేతలు (ఇతర పార్టీల నాయకులు) అవినీతి ఆరోపణలను పట్టించుకోరు. కానీ, నేను పట్టించుకుంటాను. బీజేపీ నేతలు దొంగ, అవినీతిపరుడు అనడం నా హృదయాన్ని గాయపరిచింది. అందుకే బాధతో రాజీనామా చేశాను. నాకు సొంత ఇల్లు కూడా లేదు. తమ ఇల్లు తీసుకోవాలని ప్రజల నుంచి నాకు ఫోన్లు వస్తున్నాయి. దసరా నవరాత్రులు మొదలైనప్పుడు సీఎం బంగ్లాను ఖాళీ చేసి, వారి(ఢిల్లీ ప్రజలు)లో ఒకరి ఇంటికి వెళ్లి నివసిస్తాను' అన్నారు. త్వరలో జరుగనున్న ఢిల్లీ ఎన్నికలు తనకు అగ్ని పరీక్ష అని వ్యాఖ్యానించారు.

### బీజేపీలో చేరకపోతే చంపేస్తామన్నారు

బీజేపీలో చేరకపోతే జైలులోనే చంపేస్తామంటూ తనకు బెదిరింపులు వచ్చాయని ఆప్ నేత సిసోడియా చెప్పారు. 'జర్నలిస్టుగా ఉన్నప్పుడు 2002లో రూ.5లక్షలతో ఫ్లాట్ కొన్నా. దాన్ని తీసేసుకున్నారు. నా బ్యాంకులోని రూ.10లక్షలను స్తంభింపజేశారు. కుమారుడి కాలేజీ ఫీజుల కోసం అడుక్కునేలా చేశారు'' అంటూ ఆవేదన చెందారు. గత 26 ఏళ్లుగా అరవింద్ కేజ్రీవాల్ను అన్నగా భావిస్తున్నానని, ఈ రామ లక్ష్మణులను ఏ రావణుడూ విడదీయలేరని అన్నారు. ప్రజల తీర్పు పొందిన తరువాతే పదవులు చేపడుతామని చెప్పారు.

### ఆడ్వాణీకి వర్తించిన రూల్ మోదీకి వర్తించదా?

ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేయడం, అవినీతిపరులైన రాజకీయ నాయకులకు ఆశ్రయం కల్పించడం ద్వారా మోదీ అనుసరిస్తున్న విధానంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు ఈ సందర్భంగా కేజ్రీవాల్ ఐదు ప్రశ్నలు సంధించారు. అత్యధిక మంది అవినీతి నేతలను మోదీ తన పార్టీలో చేర్చుకున్నారని, ఆయనే ఒకప్పుడు వారందరినీ అవినీతిపరులన్నారని కేజ్రీవాల్ గుర్తుచేశారు. ఇలాంటి రాజకీయాలను ఆర్ఎస్ఎస్ ఆమోదిస్తుందా? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. అలాగే, బీజేపీలో రిటైర్మెంట్ వయసు(75 ఏళ్లు) నిబంధన ఎల్కే ఆడ్వాణీకి వర్తించినట్టే, మోదీకీ వర్తిస్తుందా? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. మోదీకి ఆ నిబంధన వర్తించదని అమిత్ షా అంటున్నారని కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీకి సైద్ధాంతిక గురువు అయిన ఆర్ఎస్ఎస్ అవసరం తమ పార్టీకి లేదని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యానించినప్పుడు భగవత్‌కు ఏమనిపించింది? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. బీజేపీ ప్రస్తుత రాజకీయాల పట్ల భగవత్ సంతృప్తి చెందుతున్నారా? అని కూడా కేజ్రీవాల్ ప్రశ్నించారు.

మనం





# బంగ్లాదేశ్‌పై భారత్ ఘన విజయం

బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. చెన్నై వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో రోహిత్ సేన 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. 515 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ రవిచంద్రన్ అశ్విన్(6/88) ధాటికి 234 పరుగులకే కుప్పకూలింది. బంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో(127 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులతో 82) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లలో అశ్విన్‌తో పాటు జడేజా(3/58) మూడు వికెట్లు తీసాడు. బుమ్రాకు ఓ వికెట్ దక్కింది.

### రఫ్ఫాడించిన అశ్విన్, జడేజా..

158/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్ 62.1 ఓవర్లలోనే కుప్పకూలింది. ఓవైపు అశ్విన్.. మరోవైపు జడేజా తమ బంతులతో బంగ్లాదేశ్ బ్యాటర్లను చెడుగుడు ఆడారు. ఈ ఇద్దరి ధాటికి 24 ఓవర్లలోనే బంగ్లాదేశ్ 6 వికెట్లు కోల్పోయింది. పేసర్లను సమర్థవంతంగా ఆడిన బంగ్లాదేశ్ ఓవర్‌నైట్ బ్యాటర్‌లు షకీబ్ అల్ హసన్, నజ్ముల్ షాంటోలు క్రీజులో పాతుకుపోయే ప్రయత్నం చేశారు. కానీ అశ్విన్‌ను రంగంలోకి దింపిన రోహిత్ ఫలితాన్ని రాబట్టాడు. అశ్విన్ వేసిన తన తొలి ఓవర్‌లోనే షకీబ్ అల్ హసన్ పెవిలియన్ చేరాడు.

అనంతరం లిట్టన్ దాస్‌ను జడేజా ఔట్ చేయగా.. మెహ్దీ హసన్ మీరాజ్‌ను అశ్విన్ పెవిలియన్ చేర్చాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు నిలకడగా ఆడుతూ సెంచరీ దిశగా సాగుతున్న బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ షాంటోకు రోహిత్ తన మార్క్ కెప్టెన్సీతో చెక్ పెట్టాడు. జడేజా సాయంతో ఊరించే బంతి వేయించి బుట్టలో వేసుకున్నాడు. క్రీజులోకి వచ్చిన టస్కిన్ అహ్మద్ను అశ్విన్ ఔట్ చేయగా.. హసన్ మహముద్ను క్లీన్ బౌల్ చేసిన జడేజా భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

### భారీ ఆధిక్యంతో..

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులకు ఆలౌటవ్వగా.. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే కుప్పకూలిన విషయం తెలిసిందే. దాంతో రోహిత్ సేనకు 227 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. బ్యాటింగ్‌లో అశ్విన్(113), రవీంద్ర జడేజా(86) సత్తా చాటితే.. బ్యాటింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా(4/50) నిప్పులు చెరిగాడు. రెండో ఇన్నింగ్స్‌ను టీమిండియా 287/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. శుభ్మన్ గిల్ ( 176 బంతుల్లో, 10 ఫోర్లు, 4 సిక్సర్లతో 119 నాటౌట్), రిషభ్ పంత్ (128 బంతుల్లో, 13 ఫోర్లు, 4 సిక్సర్లతో 109) శతకాలతో రాణించారు. ఈ గెలుపుతో రెండు టెస్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. తద్వారా తమ టెస్ట్ సీజన్ను రోహిత్ సేన ఘనంగా ప్రారంభించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటిన లోకల్ భాయ్ అశ్విన్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ సెప్టెంబర్ 27 నుంచి కాన్పూర్ వేదికగా జరగనుంది.

## వారి వల్లే ఓడాం



బ్యాటింగ్ వైఫల్యంతోనే భారత్‌తో తొలి టెస్ట్‌లో ఓటమిపాలయ్యామని బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో అన్నాడు. బౌలర్‌లు అద్భుతంగా రాణించారని, కానీ బ్యాటింగ్ విభాగం మెరుగ్గా రాణించాల్సిన అవసరం ఉందన్నాడు. భారత బ్యాటర్ల అసాధారణ బ్యాటింగ్ కూడా తమ ఓటమిని శాసించిందన్నాడు. ఆదివారం ముగిసిన ఈ టెస్ట్‌లో టీమిండియా 280 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. 515 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ 234 పరుగులకే కుప్పకూలింది. రవిచంద్రన్ అశ్విన్(6/88) ఆరు వికెట్‌లతో బంగ్లా పతనాన్ని శాసించాడు. బంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో(127 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన నజ్ముల్ హొస్సేన్ షాంటో.. ఓడినా కొన్ని సానుకూలాంశాలు లభించాయని చెప్పాడు. 'మ్యాచ్ ప్రారంభమైన 2-3 గంటలు హసన్ మహముద్, టస్కిన్ అహ్మద్, నహిద్ రాణా అద్భుతంగా బౌలింగ్ చేసారు. ఈ మ్యాచ్‌లో మాకు లభించిన సానుకూలాంశం ఇదే. అయినా భారత్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా అద్భుత భాగస్వామ్యంతో భారీ స్కోర్ నమోదు చేసింది. మా పేసర్‌లు అద్భుతంగా రాణించారు. ప్రతీ ఒక్కరు తమ బౌలింగ్‌లో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కొత్త బంతితో నిప్పులు చెరిగారు. గత కొన్ని సిరీస్‌లుగా బౌలింగ్ లో మేం మెరుగైన ప్రదర్శన చేస్తున్నాం. అదే నిలకడను మేం కొనసాగించాల్సిన అవసరం ఉంది. ఓ బ్యాటర్‌గా నేను పరుగులు చేసేందుకు ప్రయత్నిస్తున్నాను. ఈ మ్యాచ్‌లో నా బ్యాటింగ్‌ను ఆస్వాదించాను. ఫలితం గురించి ఆలోచించ కుండా వీలైనంతవరకు పోరాడాలనుకున్నాను. మా విధానాన్ని కొనసాగిస్తూ.. బలాలను నమ్ముకొని లక్ష్యం కోసం ప్రయత్నించాలి. బౌలర్‌లు గొప్ప ప్రదర్శన చేశారు.

## అతని వల్లే గెలిచాం



వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతోనే బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్‌లో విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 280 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ విజయానంతరం మాట్లాడిన రోహిత్ శర్మ.. అశ్విన్‌తో పాటు వికెట్ కీపర్ రిషభ్ పంత్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ మ్యాచ్ కోసం ఏర్పాటు చేసిన రెడ్ సాయిల్ పిచ్ బాగుందని, ఈ వికెట్‌పై రాణించాలంటే బ్యాటింగ్, బౌలింగ్‌లో ఓపిక చూపించాలని అభిప్రాయపడ్డాడు. 'ఇదో గొప్ప విజయం. ప్రత్యర్థి పై చేయి సాధించిన తర్వాత కూడా గెలిచాం. సుదీర్ఘ విరామం తర్వాత ఆడినా.. గేమ్‌పై టచ్ పోదు కదా? ఓ వారం క్రితమే ఇక్కడికి వచ్చి ఈ మ్యాచ్ కోసం సన్నద్దమయ్యాం. అందుకు తగినట్లుగానే ఆశించిన ఫలితాన్ని రాబట్టాం. రిషభ్ పంత్ చాలా కష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్నాడు. ఆ కఠిన పరిస్థితుల నుంచి బయటపడటం అద్భుతం. అంతేకాకుండా అతను ఐపీఎల్‌లోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ప్రపంచకప్ గెలిచాడు. ఇప్పుడు తనకిష్టమైన ఫార్మాట్‌లో సత్తా చాటాడు. ఈ క్రెడిట్ పూర్తిగా అతనిదే. ఈ మ్యాచ్ కోసం అతను దులీప్ ట్రోఫీ కూడా ఆడాడు. తనదైన రోజున బ్యాట్తో అతను ఎలా ఆడుతాడో మాకు బాగా తెలుసు. బ్యాట్‌తోనే కాకుండా గ్లోవ్స్‌తో అద్భుతమైన ప్రదర్శన చేశాడు. పిచ్ కండిషన్స్‌తో సంబంధం లేకుండా రాణించేలా మా జట్టును మేం సిద్ధం చేశాం. స్వదేశంలో ఆడినా.. విదేశాల్లో ఆడినా సత్తా చాటేందుకు మా బౌలర్లు సిద్ధంగా ఉంటారు. గత కొన్నేళ్లుగా మేం ఇదే తరహాలో ఆడుతూ విజయాలు సాధిస్తున్నాం. స్పిన్, పేస్ కండిషన్స్ అనే తేడా లేకుండా జట్టు కోసం రాణించేందుకు రెడీగా ఉంటారు. రెడ్ సాయిల్ పిచ్ బ్యాటింగ్, బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. కాకపోతే కాస్త ఓపికతో ఆడాల్సి ఉంటుంది. బౌలింగ్‌లో కూడా అంతే. బ్యాటింగ్లో మేం ఓపికతో ఆడి భారీ స్కోర్లు చేశాం. బౌలింగ్లోనూ ఓపికతో సరైన ప్రదేశాల్లో బంతిని హిట్ చేసి ప్రత్యర్థి బ్యాటర్లను ఒత్తిడికి గురి చేశాం. ఈ మ్యాచ్‌లో మా విజయానికి ప్రధాన కారణం అశ్విన్. అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ప్రతీసారి అతను జట్టుకు అండగా నిలుస్తున్నాడు. బంతితో పాటు బ్యాట్‌తోనూ సత్తా చాటుతున్నాడు. ఇలా చెప్పడం సరైనదో కాదో నాకు తెలియదు కానీ. అతను ఇప్పటికే జట్టు కోసం చాలా చేశాడు. ఎప్పుడూ అతను ఆటకు దూరంగా వెళ్లలేదు. ఐపీఎల్ తర్వాత టీఎన్‌పీఎల్ ఆడాడు. ఆ టోర్నీలో టాప్‌ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడం అతని బ్యాటింగ్ మెరుగయ్యేందుకు ఉపయోగపడింది.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

## మెగాస్టార్‌కి అరుదైన గౌరవం



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నాడని తెలిసిందే. డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా అరుదైన రికార్డు నెలకొల్పాడు చిరంజీవి. ఈ మేరకు ఆదివారం జరిగిన ఈవెంట్‌లో బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి Most Prolific Film Star (డ్యాన్సర్/ యాక్టర్‌గా) అవార్డును అందుకున్నాడు. చిరు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్ ఫర్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ డ్యాన్సింగ్ సెన్సేషన్‌గా నిలిచి.. మరోసారి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాడు. 150కిపైగా సినిమాల్లో నటించి వందలాది ఐకానిక్ సాంగ్స్‌లో తన మెస్మరైజింగ్ డ్యాన్స్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్టార్ యాక్టర్లలో టాప్‌లో నిలిచి టాక్ ఆఫ్ ది ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీగా నిలిచాడు. చిరంజీవి 46 ఏండ్ల సినీ కెరీర్‌లో 156 సినిమాలు, 537 పాటలు, 24వేల డ్యాన్సింగ్ మూమెంట్స్‌తో మ్యాజిక్ క్రియేట్ చేసిన అరుదైన నటుడిగా రికార్డు నమోదు చేశాడు.

## ఇకనైనా ఆపండి..

సీనియర్ హీరోయిన్ సిమ్రన్‌పై సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు వార్తలను ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో సిమ్రన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. 'ఇప్పటివరకూ నేను నిశ్శబ్దంగా ఉన్నాను. ఇకనైనా నాపై తప్పుడు వార్తలు రాయడం ఆపండి. మీకు ఇప్పుడు మళ్లీ స్పష్టం చేస్తున్నా. ఏ పెద్ద హీరోతోనూ పని చేయాలనే కోరిక నాకు లేదు. ఇప్పటికే వారితో చాలా సినిమాల్లో చేశా. ఇప్పుడు నా లక్ష్యాలు చాలా భిన్నంగా ఉన్నాయి. అలాగే, నా పరిమితులు నాకు తెలుసు. ఒకరితో లేదా మరొకరితో ముడిపెడుతూ ఇన్నేళ్లుగా నాపై సోషల్ మీడియాలో ఏదో ఒక వార్త వస్తూనే ఉన్నా నేను చాలా సైలెంట్‌గా ఉన్నాను. నాకంటూ ఒక ఆత్మగౌరవం ఉంది. దానికే నా మొదటి ప్రాధాన్యత. STOP.. ఇది చాలా శక్తివంతమైన పదం. కాబట్టి, ఇకనైనా తప్పుడు ప్రచారాలు ఆపండి అని చెబుతున్నా. నా గురించి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తోన్న వారు నాకు వెంటనే క్షమాపణలు చెప్పాలి'' అని సిమ్రన్ సీరియస్ అయ్యారు.



## ఆ కాపీ సీన్స్ చూసి షాకయ్యా



స్టార్ దర్శకుడు శంకర్ సోషల్ మీడియాలో ఓ షాకింగ్ పోస్ట్ పెట్టారు. తాను హక్కులు పొందిన ఓ ప్రముఖ నవలలోని సన్నివేశాలను తన అనుమతి లేకుండా సినిమాల్లో పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ పోస్ట్ పెట్టారు. తన పోస్ట్‌లో శంకర్ ఏం రాసుకొచ్చారంటే..'వెంకటేశన్ రాసిన ఐకానిక్ తమిళ నవల 'నవ యుగ నాయగన్ వేళ్ పారి' కాపీరైట్స్ నావే. అయితే, నా అనుమతి లేకుండా అందులోని సన్నివేశాలను చాలా సినిమాల్లో వినియోగించడం చూసి షాకయ్యాను' అని శంకర్ తెలిపారు. తన పోస్ట్ శంకర్ ఇంకా రాసుకొస్తూ.. 'నవలలోని ముఖ్యమైన సీన్ను.. ఓ లేటెస్ట్ మూవీ ట్రైలర్‌లో చూసి కలత చెందాను. నవలలోని సీన్స్‌ను సినిమాలు, వెబ్సిరీస్‌లు, మరే ఇతర ప్లాట్‌ఫామ్స్‌లోనైనా వినియోగించడం మానుకోండి. క్రియేటర్ల హక్కులను గౌరవించండి. కాపీరైట్‌ను ఉల్లంఘించకండి. లేదంటే న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది' అంటూ శంకర్ హెచ్చరించారు. ప్రస్తుతం శంకర్ రామ్ చరణ్ హీరోగా వస్తున్న 'గేమ్ ఛేంజర్' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు.

## సైఫ్‌తో పెళ్లి.. నన్ను హెచ్చరించారు..



బాలీవుడ్ నటి కరీనా కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. జీవితానికి సంబంధించిన ఓ కీలక నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది తనని హెచ్చరించారన్నారు. కానీ, తాను వారి మాటలు లెక్కచేయలేదని చెప్పారు. జీవితంపై తనకు ఒక అవగాహన ఉందన్నారు. ఎవరైనా సరే అనుకున్నది సాధించడం కోసం శ్రమించాలని సూచించారు. ''కెరీర్ పరంగా మంచి స్థాయిలో ఉన్నప్పుడు సైఫ్ అలీఖాన్ను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. అప్పుడు తెలిసివాళ్లు చాలామంది నన్ను హెచ్చరించారు. పెళ్లి చేసుకుంటే నీ కెరీర్ ముగిసినట్టే అన్నారు. కానీ నేను వారి మాటలు పట్టించుకోలేదు. కెరీర్ ముగిసిపోవాలని రాసి ఉంటే అలాగే జరుగుతుంది. అందులో ఏముంది అని వారికి బదులిచ్చా. పెళ్లి అయ్యాక కూడా వర్క్ లైఫ్‌పై ఆసక్తి తగ్గలేదు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నా. నిజం చెప్పాలంటే పెళ్లి తర్వాతే నేను ఎక్కువగా వర్క్ చేశా. నిన్ను నువ్వు నమ్ముకుని.. సవాళ్లను స్వీకరించి.. ముందుకు సాగడంలోనే ఏదైనా ఉంటుంది'' అని కరీనా తెలిపారు. పారితోషికం కంటే పాత్రకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని ఇటీవల ఓ సందర్భంలో కరీనా చెప్పారు. ''కేవలం పారితోషికాన్ని దృష్టిలో ఉంచుకుని సినిమాలు అంగీకరించను. పాత్ర నచ్చితే తక్కువ రెమ్యూనరేషన్‌కూ యాక్ట్ చేస్తా. అది పూర్తిగా నా అభిప్రాయం మీద ఆధారపడి ఉంటుంది. సినిమా ఎలాంటిది? అందులో నా పాత్ర ఏమిటి? అది సమాజంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది? అనే విషయాలను పరిగణనలోకి తీసుకుంటా'' అని తెలిపారు. సినిమాల విషయానికి వస్తే 'క్రూ'తో ఇటీవల విజయాన్ని అందుకున్నారు కరీనా కపూర్. తాజాగా ఆమె నటించిన చిత్రం 'ది బకింగ్హామ్ మర్డర్స్'. హన్సల్ మెహతా దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. డిటెక్టివ్ జస్మిత్ భమ్రా పాత్రను ఆమె పోషించారు. 10 ఏళ్ల పిల్లాడు హత్యకు గురవడం.. అప్పటికే తన బిడ్డను పోగొట్టుకున్న జస్మిత్ ఆ కేసును ఛేదించే కథనంతో ఇది రూపొందింది. శోభా కపూర్, ఏక్తా కపూర్ దీనికి నిర్మాతలుగా వ్యవహరించారు.

## 2025లో మూడు సినిమాలు..
## క్యూరియాసిటీ పెంచేస్తున్న అడివిశేష్



కంటెంట్‌ను నమ్మి సినిమాలు చేసే యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు టాలీవుడ్ యంగ్ హీరో అడివిశేష్. ఈ టాలెంటెడ్ యాక్టర్‌కు ఇండియావైడ్‌గా సూపర్ ఫ్యాన్ బేస్ ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అడివిశేష్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే గూఢచారి' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న 'జీ2' (ఎ2)లో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. వినయ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న 'జీ2' (ఎ2) నుంచి ప్రీ లుక్ పోస్టర్ కూడా నెట్టింట చక్కర్లు కొడుతోంది. మరోవైపు షనీల్ డియో (డెబ్యూడైరెక్టర్) కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న డెకాయిట్‌ఔలో కూడా నటిస్తున్నాడు. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. వీటితోపాటు మూడో ప్రాజెక్ట్ (వివరాలు తెలియాల్సి ఉంది)ను కూడా చేస్తున్నాడు. మూడో సినిమా గురించి అడివిశేష్ 2025లో మూడు సినిమాలు విడుదల అనే ట్వీట్‌తో క్లారిటీ ఇచ్చేశాడని అర్థమవుతోంది. అడివిశేష్ మూడో ప్రాజెక్ట్ శైలేష్ కొలను డైరెక్షన్‌లో నాని నటిస్తోన్న హిట్ 3 అయి ఉంటుందా..? ఇందులో ఏమైనా కీ రోల్ చేస్తున్నాడా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మొత్తానికి అడివిశేష్ వచ్చే ఏడాది వరుస సినిమాలతో ఫాలోవర్లకు ఊపిరాడకుండా చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా ట్వీట్‌తో అర్థమవుతోంది.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. **EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.**